



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

పేజీలు 16




“ నేటి దినపత్రిక సూర్య కథనాలపై ఒత్తిడి..
ఇది ఎంతవరకు న్యాయం?

ఇటీవల ఐసిడిఎస్‌లో అవినీతిపై నేటి దినపత్రిక సూర్య లో ప్రత్యేక కథనాలు ప్రచురించాయి. ఈ కథనాల తరువాత జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల సీడీపీవోలు, సూపర్వైజర్లను కార్యాలయానికి పిలిపించి.. “మీడియాలో వచ్చిన వార్తలను ఖండించాలి... ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని చెప్పాలి” అంటూ ఒత్తిడి తెచ్చారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. ఇది పరిపాలనా పరిమితులను దాటిన చర్య కాదా? ఒక అధికారికి మీడియా కథనాలపై ఉద్యోగులను ఇలా ఉపయోగించుకునే హక్కు ఉందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ”

# శాడిజం ఆ మేడం నైజమా..?

- ఐసిడిఎస్‌లో అవినీతి అక్రమాలు అధికార దుర్వినియోగం, నిధుల మళ్లింపు ఆరోపణలు
- నేటి దినపత్రిక సూర్య కథనాలను ఖండించాలని సిడిపిఓ లపై ఒత్తిడి
- లిక్కర్ స్కాంలో అరెస్టైన చెవిరెడ్డిని పరామర్శించడంపై కూటమిలో ఆగ్రహం
- సమీక్షల పేరుతో కింది స్థాయి సిబ్బందిపై వేధింపులు
- నిబంధనల మేరకు పని చేస్తే ఆ మేడం నుంచి తప్పని చీవాట్లు
- శ్రీ సత్యసాయి జిల్లాలో కలకలం రేపుతున్న పీడీ ప్రమీల వ్యవహార శైలి


శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:

శ్రీ సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ (సమగ్ర శిశు అభివృద్ధి సేవలు) శాఖలో జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు కేవలం అంతర్గత శాఖా సమస్యగా మిగలడం లేదు. ఉద్యోగుల వేదన, అవినీతి, అక్రమాలు, వేధింపులు అవమానాలు నిధుల వినియోగంపై అనుమానాలు, అధికార దుర్వినియోగ ఆరోపణలు.. ఇవన్నీ కలసి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. గత ఏడాది ఆగస్టులో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రమీల వ్యవహార శైలిపైనే ఇప్పుడు తీవ్రమైన ఆరోపణలు, పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.“ఆమె చెప్పిందే చట్టం” అన్న వాతావరణం ఎలా ఏర్పడింది? శాఖలోని పలువురు ఉద్యోగుల మాటల్లో చెప్పాలంటే, ప్రస్తుతం ఐసిడిఎస్ కార్యాలయాల్లో భయ వాతావరణం నెలకొంది. విధి నిర్వహణలో నిబంధనల ప్రకారం ప్రశ్నలు లేవనెత్తినా, సూచనలు చేసినా వాటిని తిరుగుబాటుగా భావిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. “ఆమె చెప్పిందే వేదం... ఎదురు మాట్లాడితే పరిణామాలు తప్పవు” అన్న మాట ఉద్యోగుల నోళ్లలో వినిపించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.ఇది కేవలం వ్యక్తిగత అసంతృప్తి కాదు. సూపర్వైజర్లు, సీడీపీవోలు వంటి మధ్యస్థాయి అధికారులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని సమాచారం.

04లో

## దొంగ బిల్లుల దారి ఎటు?

ఓబులదేవుర చెరువు ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్వాడీ కార్యకర్త అకౌంట్ ద్వారా లక్షల్లో బిల్లులు రూపొందించారన్న విషయం ఇప్పుడు కీలక మలుపు.సాధారణంగా ఒక అంగన్వాడీ కార్యకర్తకు వచ్చే వ్యయ పరిమితి ఎంతో అధికారులకు తెలుసు. అలాంటప్పుడు లక్షల్లో బిల్లులు ఎలా మంజూరయ్యాయి? ఎవరి అనుమతితో? ఆ మొత్తాలు నిజంగా ఖర్చయ్యాయా? ఈ ప్రశ్నలకు ఇప్పటివరకు స్పష్టమైన సమాధానాలు లేవు. ఇవి కేవలం పత్రికా కథనాలకే పరిమితం కాకుండా, అధికారిక ఆడిట్ అవసరమన్న డిమాండ్ బలపడుతోంది.



## బుదిగుమ్మలో కనుల పండుగగా శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవం

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదిగుమ్మలో శ్రీ ఆంజనేయస్వామి తిరునాళ్లలో భాగంగా శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం మాఘ శుద్ధ షష్టి శనివారం శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శనివారం వేకువ జామున గంగపూజ, గోపూజ, శ్రీవారికి శుద్ధోదక పంచామృత అభిషేకంలు స్వామి వారికి అలంకరణ అనంతరం కుంకుమార్చన, పుష్పార్చన, శ్రీవారి దర్శనం నివేదన తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించడం జరిగింది.

మిగతా 03



## ఫిబ్రవరి 21నుంచి 28 వరకు గవి మఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

అందరి సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేద్దాం

జిల్లా దేవదాయ శాఖ అధికారి, గవి మఠం సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్

04

## బాల్య వివాహాల నివారణ కోసం కృషి చేయాలి : కలెక్టర్

08 పేజీలో



# ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత





- గరికపాటి ప్రవచనాలు ప్రజలను ఆకట్టుకుంది...
- ఆధ్యాత్మిక చింతనతోనే మానవునికి ప్రశాంతత గరికపాటి నరసింహారావు
- ఆధ్యాత్మిక గురువు కళ్యాణ దుర్గం పట్టణానికి రావడం.. మా అదృష్టం ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో మొట్టమొదటిసారిగా పేరు మోసిన ఆధ్యాత్మిక ప్రవచన గురువు గరికపాటి నరసింహారావు కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో, పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ చౌదరి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో జ్యోతి ప్రవచనాలు చేసి ప్రారంభించారు. . ఈ సందర్భంగా గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ... మానవునికి ఆధ్యాత్మిక చింతన తోనే ప్రశాంతతను కలిగినిస్తుందని, ప్రతి మనిషి ఆధ్యాత్మిక ప్రవచనాలతో మెలగాలని పట్టణ ప్రజలకు గరికపాటి

మిగతా 03





## ప్రభుత్వ వైద్య కళాశాలలో
# సిల్వర్ జూబ్లీ వేడుకలు



అనంతపురం, మేజర్ న్యూస్, ఫిబ్రవరి 07 : అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలోని సెంట్రల్ హాల్‌లో శనివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ పైలాన్ కు మంత్రి, ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో ప్రారంభమైన కళాశాల తొలి బ్యాచ్‌ను స్మరించుకుంటూ, గత 25 ఏళ్లుగా వైద్య విద్యా రంగంలో కళాశాల అందిస్తున్న సేవలను ప్రశంసించారు. గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో, సమర్థులైన వైద్యులను తయారు చేయడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. అనేక మంది పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో సేవలందిస్తూ కళాశాల ప్రతిష్ఠను పెంచుతున్నారని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితోనే 25 ఏళ్ల క్రితం అనంతపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటైందని.. ఆ తర్వాత ఆయన హయాంలోనే పీజీ సీట్లు కూడా వచ్చాయని అన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో
# రైతులకు అవగాహన కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రసాయనిక ఎరువుల వినియోగం,సేంద్రీయ మరియు జీవన ఎరువుల అవగాహనా కార్యక్రమంలో భాగంగా గత పది రోజుల నుండి కేవికే దత్తత గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ ఆధ్వర్యంలో సమగ్ర ఎరువుల యాజమాన్యంపై కేవికే శాస్త్రవేత్త డాక్టర్ జి. శశికళ రైతులకు అవగాహన కల్పించారు.శింగనమల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా రసాయనిక ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులు మరియు జీవ ఎరువులను ఉపయోగించడం వల్ల నేల సారవంతం అవుతుందని, నేల కాలుష్యం తగ్గుతుందని తెలిపారు.పంట కోత అనంతరం మిగిలిపోయిన కాండాలను మట్టిలో కలియదున్నడం వల్ల, నేల నాణ్యతను మెరుగు పరచడానికి సహాయ పడుతుందని తెలిపారు. రసాయన ఎరువులతో పాటు పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువుల వినియోగ విధానంపై అవగాహన కల్పించారు. పశువుల ఎరువు వేయడం వల్ల నేలలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలిపారు. జీవన ఎరువులను ఉపయోగించడం ద్వారా మనం వరి, పప్పుధాన్యాలు, మొక్కజొన్న, కూరగాయలు వంటి పంటలను తక్కువ ఖర్చుతో పండించవచ్చని ఇది సూక్ష్మజీవుల సంఖ్యను మెరుగుపరచడంలో సహాయపడుతుందని తెలిపారు.తద్వారా నేలలో ఉన్న పోషకాలు కరిగి మొక్కలకు పోషకాలు అంది భూమి సారవంతం మవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గంగమ్మ భౌతిక కాయానికి
# నివాళులర్పించిన సమన్వయకర్త ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలో ని ఆర్ అనంతపురం పంచాయతీ రేకులకుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లేట్ శ్రీరాములు మాతృమూర్తి,వైసీపీ యువనాయకులు హరీష్ నాన్నమ్మ అయిన గంగమ్మ శనివారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ నియోజకవర్గం సమన్వయకర్త యస్ ఎల్ ఈరలక్కప్ప వారి స్వగ్రామం రేకులకుంట గ్రామానికి చేరుకుని గంగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించి, మీ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శివ గంగప్ప, పంచాయితీ అధ్యక్షుడు నర్సిగౌడ్, జడ్పిటిసి నరసింహమూర్తి, హనుమంతరాయప్ప , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బోర్వెల్ తిమ్మప్ప, లక్ష్మీనారాయణ హనుమంతరాయుడు, మంజునాథ్,తదితరులు పాల్గొన్నారు.

## “ భక్తిశ్రద్ధలతో హజ్రత్ గులాం షా ఖాద్రీ బాబా
# ఉరుసు షంషీర్...”

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: స్థానిక రైల్వేపోర్టర్స్ లైన్ లో వెలసిన హజ్రత్ సయ్యద్ హబీబూర్ రహిమాన్ ఉర్ఫ్ సయ్యద్ గులాం షా ఖాద్రీ బాబా (రఅ) స్వాముల వారి 66వ. ఉరుసులో భాగంగా శనివారం షంషీర్ ను దర్గా నిర్వాహకులు, భక్తాదులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం మేరకు ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంపై నుండి షంషీర్ ను రైల్వే కుటుంబాలు అధికంగా నివసించే పోర్టర్స్ లైన్ దర్గా మసీదు నుంచి మేళతాళాలతో ప్రారంభమైన ఊరేగింపు రైల్వే ఆసుపత్రి, డీజిల్ షెడ్ రోడ్డు, శాంతినగర్, అరవింద్ నగర్,ట్విన్ లైన్,నంద్యాల బ్రిడ్జి, అంజుమన్ స్ట్రీట్, ధర్మవరం గేట్, ముసాఫిర్ బంగ్లా,భాగ్యనగర్,మస్తాన్ పేట,బెంచికొట్టాల, విద్యానగర్ క్రాస్ రోడ్ల మీదుగా, మేళతాళాలతో షంషీర్ దర్గాను చేరుకుంది. పీఠాధిపతులు, నిర్వాహకులు,దర్గా పెద్దలు, భక్తాదుల ఆనందోత్సాహాల నడుమ ఉరుసులో కీలక ఘట్టమైన పవిత్రమైన షంషీర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



### ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే జయరాం....

హజ్రత్ సయ్యద్ గులాం షా ఖాద్రీ బాబా వారి 66వ ఉరుసు మహోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇన్చార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి, మున్సిపల్ 20 వ వార్డ్ కౌన్సిలర్ రామగౌని పవన్ కుమార్ గౌడ్, కూటమి నాయకులు దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హజ్రత్ గులాం షా ఖాద్రీ బాబా వారి దివ్య ఆశీస్సులతో గుంతకల్లు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వారు ప్రార్థనలు చేశారు.

## ఎన్నికలకోసం
# తరలిన కామ్రేడ్స్





అనంతపురం మేజర్‌న్యూస్ : రాష్ట్ర సంఘం ఎన్నికల కార్యక్రమానికి నామినేషన్ వేసిన సందర్భంగా కామ్రేడ్ విద్యాసాగర్ కామ్రేడ్ డివి రమణ నాయకత్వంలో వారి ప్యానల్ లో నామినేషన్ వేయబోతున్న సందర్భంగాఅనంతపూర్ జిల్లా నుండి 300 మంది ఉద్యోగులు బస్సులలో రైలులో తరలివెళ్లారు. అనంతపురం జిల్లా నుండి అనంతపురం జిల్లా అధ్యక్షులు జక్కుల మాధవ్ కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రేపటి రోజున జరగబోయే రాష్ట్ర ఎన్నికల నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అనంతపురం జిల్లా నుండి విద్యాసాగర్ ప్యానల్ కు పూర్తి సంఘీభావం ప్రకటిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ బాబు, లింగమేష్, జమీల బేగం, దస్తగిరి సంయుక్త కార్యదర్శులు వంశీ,ఉరవకొండ తాలూకుఅధ్యక్ష కార్యదర్శులు భాస్కర్, వరప్రసాద్, కంబదూర్ తాలూకా అధ్యక్షులు ఉమా మహేష్,కళ్యాణ్ దుర్గం అధ్యక్షులు తిరుపాలయ్య గారు తదితరులు ఉద్యోగుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పెంకాక్
# సిలాట్ విజేతలకు అభినందనలు



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో జనవరి 28 నుంచి 31 వరకు జరిగిన ఆల్ ఇండియా పెంకాక్ సిలాట్ పోటీల్లో జాతీయ స్థాయిలో విజయం సాధించిన ఎల్ ఆర్ జి విద్యాలయ విద్యార్థులు కె మణి తేజ, షఫీవుద్దీన్ లను హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, బాలాజీలు అభినందనలు తెలిపారు. కోచ్ ప్రవీణ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు,ఈ క్రీడాకారుల సాధనను ప్రశంసిస్తూ, వారి కష్టపడిన ప్రయత్నాలకు శుభాలు కలగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు,పెంకాక్ సిలాట్ రంగంలో దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులతో పోటీలలో గెలిచిన ఈ క్రీడాకారులకు ఎమ్మెల్యే ఆఫీస్ ప్రత్యేకంగా అభినందిస్తూ క్రీడాకారులను శాలువలతో సత్కరించారు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆఫీస్ ద్వారా యువ క్రీడాకారుల ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కూడా వారి విజయాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.హిందూపురం స్థానికంగా క్రీడా, విద్య, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కార్యాలయం తోడ్పాటునందిస్తుందన్నారు, ఈ అభినందన యువతలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పట్టణ అధ్యక్షుడు వెంకటేష్, దుర్గ నవీన్, జే పీ కె రాము, రామాంజనేయులు, అయూబ్, భార్గవ్, పెంకాక్ సిలాట్ జిల్లా సెక్రటరీ జనార్దన్ రెడ్డి, ట్రెజరర్ రియాజ్ భాష, ఖాన్ బాబా ఫక్రోద్దీన్, ఎన్ ఆర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గవి మఠం బ్రహ్మోత్సవాలకు
# పకడ్బందీ ఏర్పాట్లు
### గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో గవి మఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మహారథోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనీస మౌలిక వసతులు కల్పించి, ఉత్సవాలు సజావుగా జరిగే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్, ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్, జిల్లా దేవదాయ శాఖ అధికారి, గవి మఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, ఎంపీడీవో రవి ప్రసాద్ మిగిలిన అన్ని శాఖల అధికారులతో ఈనెల ఫిబ్రవరి 26వ తేదీ గురువారం జరగనున్న గవి మఠం మహా రథోత్సవ ఏర్పాట్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులకు రథోత్సవ ఏర్పాట్లపై అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వేలాదిగా భక్తులు తరలివస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించే దిశగా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, పార్కింగ్ వసతి, చలువ పందిళ్ళు ఏర్పాట్లు తదితర వసతులు కల్పించాలని తెలిపారు. బ్రహ్మరథం సజావుగా లాగేందుకు రహదారి వెంబడి గ్రావెల్ మట్టితో చదును చేయించాలని సూచించారు. పోలీసులు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఉత్సవాల్లో ఎలాంటి అసాంఘిక ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి చర్యలు చేపట్టాలని కోరారు. అగ్ని ప్రమాదాలు, విద్యుత్ ప్రమాద ఘటనలు నివారణకు అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గుర్తు చేశారు. సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా వాటి నిర్వాహకులకు ముందస్తు సమాచారం అందించాలని సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ కు తెలిపారు. అవసరమైతే ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి, స్వచ్ఛంద సంస్థల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. లంకా దహనం సందర్భంగా సభ్యులకు మాత్రమే లోపలికి అనుమతించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ సిఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ నస్రీన్, జేఈ ఐజయ్య, విద్యుత్ ఏఈ గురుమూర్తి, అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య, ఆర్టీసీ డీఎం ఎస్ హంపన్న, ఆర్ ఐ రామకృష్ణ , గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, మధు, రఘు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత

▸▸ మొదటి పేజీ తరువాయి

పిలుపునిచ్చారు. మానవుడు సన్మార్గంలో నడిచినప్పుడే మానవునికి సార్థకత ఉంటుందని, ఆధ్యాత్మిక గురువు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ప్రవచనాలు విన్న తర్వాత ప్రతి మనిషి ఆచరించాలని ప్రజలకు గరికపాటి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు నన్ను మా నియోజకవర్గానికి వచ్చి మీ ప్రవచనాలను మా ప్రజలకు వినిపించాలని కోరగా, మొట్టమొదటిసారిగా మీ నియోజకవర్గానికి వచ్చి ఇంతమంది ప్రజానీకాల మధ్యలో ఆధ్యాత్మిక బోధన చేయడం నాకు సంతృప్తి కలుగుతుందని ఆధ్యాత్మిక గురువు గరికపాటి పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ.. గరికపాటి తన ప్రవచనాలు మన సహస్రనామం దశావతార లీల రామాయణం కళాతత్వం కవి సంతోషాలు అనుభవాలు, రామాయణ బహుముఖ ప్రస్థానం అనేక వాటిని ప్రజలకు వినిపించడం ఆధ్యాత్మిక గురువు కళ్యాణ్ దుర్గం




పట్టణాల ప్రజలకు ఎన్నో ప్రవచనాలతో ప్రజలను అలరింప చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని పట్టణ ప్రజలంతా ఆధ్యాత్మిక సేవకు నిమగ్నం కావడం శుభశకునమని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. గరికపాటి ప్రవచనాలను పట్టణ భారీగా తరలివచ్చారు. పార్టీలకు మతాలకు కులాలకు అతీతంగా ప్రజలు భారీగా పాల్గొనడం విశేషం. ఆధ్యాత్మిక గురువు గరికపాటి ప్రవచన కార్యక్రమానికి డీఎస్పీ రవిబాబు గట్టి బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు గరికపాటి నరసింహారావుకు ఘన సన్మానం చేశారు.

## వందరోజుల శిక్షణను పరిశీలించిన కలెక్టర్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - పదవ తరగతికి సంబంధించి వంద రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఉన్నత పాఠశాలను శనివారం మధ్యాహ్నం కలెక్టర్ పరిశీలించి పదవ తరగతి విద్యార్థుల యొక్క నోట్ పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో గణితశాస్త్రం పై కొన్ని ప్రాథమిక అంశాల పట్ల వారి అవగాహనను పరిశీలించారు. పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలు తెలుసుకొని వారు ఇకనుంచి తప్పనిసరిగా హాజరయ్యేటట్టు చూడాలని పేర్కొన్నారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. తదుపరి పర్యవేక్షణ నాటికి 100% హాజరు ఉండాలని, పరీక్షలలో తప్పనిసరిగా అందరూ ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.



## పూర్ణకుంభాలతో ఆహ్వానం పలికిన అర్చకులు

### – గరికపాటి కి తీర్థ ప్రసాదాలు అందించి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : పట్టణం కోటలో వెలసిన అతిపురాతన దేవాలయం శ్రీ పట్టాభి రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పుష్ప యాగంతో పాటు నియోజకవర్గ ప్రజలకు మరింత ఆధ్యాత్మికతను అందించాలనే సంకల్పంతో కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో జ్ఞాన సరస్వతి, శతావధాని గరికపాటి నర్సింహారావు ప్రవచనాల కార్యక్రమం నిర్వహిస్తుండగా ముందుగా గరికపాటి పట్టాభి రాముడిని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తో కలసి రాగ ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి మహిమాన్వితుడైన పట్టాభి రాముడిని దర్శించుకోగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వామి వారి చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు.

## ఆర్ఎంపీలు అనవసరంగా యాంటీబయోటిక్స్ ఉపయోగిస్తున్నారు

### కలెక్టర్ శ్యాం ప్రసాద్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - శ్రీ సత్య సాయి జిల్లాలోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో ఆర్ఎంపీలు, పీఎంపీలు అనవసరంగా యాంటీబయోటిక్స్, ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్స్ ఉపయోగిస్తూ ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్నారని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని వైద్యాధికారులతో, స్టేషన్ హౌస్ ఆఫీసర్ లతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వైద్య విద్యాభ్యాసం లేకుండా వైద్యం చేయడాన్ని అరికట్టడానికి ప్రతి మండలంలో "జాయింట్ యాక్షన్ కమిటీ"ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీలో మండల వైద్యాధికారితో పాటు తహసిల్దార్, ఎస్సై ఉంటారన్నారు. ముగ్గురు కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎక్కడైనా ఆర్ఎంపీలు, పీఎంపీలు హై యాంటీబయోటిక్స్, ఇంజక్షన్లు లేదా ఫ్లూయిడ్స్ ఉపయోగిస్తున్నట్టు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుట్టపర్తి డివిజన్ లో ఇప్పటివరకు 43 ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సంబంధిత వారికి సోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. కదిరి డివిజన్ లో 20 మందికి, ధర్మవరం డివిజన్ లో ఐదు మందికి, పెనుకొండ డివిజన్ లో నలుగురికి నోటీసులు ఇచ్చామన్నారు. జిల్లావ్యాప్తంగా తరచూ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## తూర్పుముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



తాడిమర్రి మేజర్ న్యూస్ ;- మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ తూర్పుముఖ ఆంజనేయస్వామికి శనివారం భక్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘ మాసం పురస్కరించుకుని ఉదయం నుంచే ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా స్వామివారికి సంప్రదాయ పద్ధతుల్లో కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించగా, ఆకు పూజలు, ప్రత్యేక అలంకరణలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పుష్పాలంకరణతో పాటు వెండి ఆభరణాలు, వస్త్రాలతో స్వామివారి దర్శనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పూజా కార్యక్రమాల్లో భాగంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం హారతి, తీర్థ ప్రసాదాల పంపిణీ జరగగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులు మాట్లాడుతూ, మాఘ మాసంలో తూర్పుముఖ ఆంజనేయస్వామిని దర్శించుకుంటే శుభఫలితాలు కలుగుతాయని, కష్టాలు తొలగి సుఖసంతోషాలు వర్ధిల్లుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక పూజల ఏర్పాట్లలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు . ఆధ్యాత్మిక వాతావరణంతో ఆలయ పరిసరాలు భక్తి శ్రద్ధలతో నిండిపోయాయి.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:- మండల పరిధిలో ని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆర్ మహేష్ ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందాడు.ప్రమాదానికి కారణమైన వాహన యజమాని చేత ఆకుటుంబానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు 4 లక్షల రూపాయలు ఆర్థిక సాయం శనివారం ప్రజావేదికలో అందజేశారు..





## బుదిగుమ్మలో కనుల పండుగగా శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

సాయంత్రం ప్రదోషకాలపూజ, శ్రీవారి పల్లికి సేవ, గరుడస్తంభ దీపారాధన నిర్వహించి అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారి విగ్రహ మూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి అలంకరించిన రథోత్సవంలో ఉంచి రథోత్సవము భక్తుల నడుమ లాగడం జరిగింది. ఈ తిరుణాలలో చుట్టు పక్క గ్రామాల నుంచి కాక, కర్ణాటక రాష్ట్రం నుంచి అనేక మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని, రథం లాగుటలో పోటీపడి రథం లాగడం జరిగింది. ఈ పూజా కార్యక్రమలు పూజారిజ్ఞానేశ్వర్ స్వామి, కార్యనిర్వాహణాధికారి బి బాబు, దేవస్థాన ధర్మకర్తలు ఎర్రి స్వామి, శివశంకరయ్య సలహాదారుడు మురళీకృష్ణ, పూజారి వాసుదేవరావు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ, ఏఎస్ఐ రామదాసు పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశారు.



## విద్యార్థులకు ఫోక్సో, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం

లేపాక్షి మేజర్ న్యూస్ : మండల పరిధిలోగల కల్లూరు, కొండూరు హై స్కూల్ నందు విద్యార్థులకు ఫోక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ బాల్యవివాహాలకు మొగ్గ చూపకూడదని, అనవసరపు కలహాలు, సైబర్ క్రైమ్ వాళ్ల జరిగే అనర్థాలను వివరించడం జరిగింది, ఎవరైనా అనవసరంగా ఓటిపి అడిగితే వారికి ఓటీపీలు తెలపరాదని పోలీసులులకు తెలియజేయా వారు సూచించారు, జిల్లా ఎస్పీ, శక్తి టీం డి.ఎస్.పి ఆదేశాల మేరకు హిందూపురం నియోజకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వరకు తెలిపారు, ఈ కార్యక్రమంలో శక్తి టీం ఎస్సై వెంకటరమణ, ఏఎస్ఐ నారాయణస్వామి, కానిస్టేబుల్ సోమశేఖర్, సులోచన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గోపుజా మహోత్సవ కార్యక్రమం.

### – హాజరైన ప్రముఖులు



మడకశిర,రూరల్ న్యూస్ : మండల పరిధిలోని మెలవాయి గ్రామంలో శనివారం విశ్వ గోమాత ఆశ్రమ సొసైటీ ఆధ్వర్యంలో గో పూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వాస్తు పండిట్, భూమనంద ఆశ్రమం అధ్యక్షులు ధనుంజయ స్వామి,. దత్త పిఠాధిపతి శ్రీ సిద్దేశ్వరస్వామి. ప్రధాన వక్త వెధవ్యాస్ మధుడి కల్లప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామీజీ మాట్లాడుతూ, గోమాతను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో, లోకకళ్యాణ్ ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షులు సుబ్బ రాయుడు,. బీజేపీ సీనియర్ నాయకులు అమరాపురం చంద్రశేఖర్, చిన్ని,.బీజేపీ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్, సిద్దగిరి ఆనందరంగారెడ్డి,.పూల హరీష్, భానుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ పరిధిలో పలువురు పేదలకు క్యాంపు ఎమ్మెల్యే కార్యాలయంలో 18,60,487 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషకరమని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,సిఎంఆర్ ఎఫ్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ప్రాణాన్ని నిలిపిన ఆసుపత్రి వైద్యులు



అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 07: జనవరి 30వ తేదీ 2026 రాత్రి 9 గంటల 30 నిమిషాలకు, ఇట్లాంపల్లి గ్రామం కళ్యాణదుర్గం మండలానికి చెందిన ఏడు సంవత్సరాల బాలుడు, బన్నీ అపస్మారస్థితిలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి పీడియాట్రిక్ డిపార్ట్మెంట్ ఎమర్జెన్సీ వార్డుకి తీసుకురావడం జరిగింది. వివరాల్లోకి వెళ్ళగా బన్నీ అనే ఏడు సంవత్సరాల బాలుడు పాముకాటుతో గురి అయినట్లుగా తెలిపారు. వాళ్లు ఇంటి దగ్గర సుమారుగా సాయంత్రం ఐదు గంటలకు వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా వాళ్లు బాబు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కొరకు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి పంపడం జరిగింది. పిల్లవాడిని పీడియాట్రిక్ డిపార్ట్మెంట్ కి తీసుకురాగా డ్యూటీ లో ఉన్న డాక్టర్లు, బాబు పరిస్థితి విషమంగా ఉందని గుర్తించి వెంటనే వెంటిలేటర్ మరియు పాముకాటుకు సంబంధించిన వైద్యం చేయడం జరిగింది. చికిత్స క్రమంలో కాంప్లికేషన్స్ వచ్చినా తగు సమయంలో వాటికి కూడా చికిత్స అందించడం జరిగింది రెండు రోజులు వెంటిలేటర్ మీదే చికిత్స చేయగా బాబు పరిస్థితి క్రమంగా మెరుగుపడటం జరిగింది. హెచ్ఓడీ డాక్టర్ రవికుమార్ సమీక్షలో అసోసియేటివ్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రవీణ్ దీన్ కుమార్, డాక్టర్ సంజీవప్పా, డాక్టర్ భాస్కర్ నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సయ్యద్ బాబు జాన్, సీనియర్ రెసిడెంట్లు,పీజీలు, నర్సింగ్ సిబ్బంది అందరూ సమన్వయంగా చికిత్స అందించి బాబు విలువైన ప్రాణాలను కాపాడటానికి తోడ్పడ్డారు. పేషంట్ పేరు దాసరి బన్నీ తండ్రి పేరు లక్ష్మీకాంత్ తల్లి పేరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యా మందిరానికి విరాళం అందించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



పామిడి మేజర్ న్యూస్ పామిడి పట్టణం నందు ప్రముఖ విద్యా సంస్థ శ్రీ సరస్వతి విద్యా మందిరం నిట్టూరు నిలయం ఇటీవల గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ . గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా గొప్ప గా ప్రారంభోత్సవం కావడం జరిగింది. పాఠశాల కమిటీ సభ్యులకు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ ఇంతమంచి కార్యక్రమం లో మేము కూడా భాగస్వాలం అవుతాం అంటూ సరస్వతి విద్యా మందిరం నూతన భవనాల నిర్మాణానికి తమ వంతుగా 2 లక్షల 50వేల రూపాయలు విరాళం అందిస్తామని ప్రకటించడం జరిగింది . ఈరోజు పాఠశాల కమిటీ సభ్యులకు యువనేత . గుమ్మనూరు ఈశ్వర్ 2లక్షల 50వేల రూపాయలు అందించడం జరిగింది . ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం గుమ్మనూరు జయరాం గారికి మరియు గుమ్మనూరు ఈశ్వర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో ప్రెసిడెంట్ బొల్లు శ్రీనివాస రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జింకల సంజీవ, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా మరియు పాఠశాల కమిటీ సభ్యులు బసవ రాజు, బాలనాగరాజు గుప్తా, అంగజాల సుదీర్, చంద్రశేఖర్,మరియుటీడీపీ నాయకులు సంజీవ, వాల్మీకి అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# శాడిజం
# ఆ మేడం నైజమా..?

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రతి నెల సమీక్ష సమావేశాల పేరుతో ఉద్యోగులను పిలిపించి, చిన్న చిన్న అంశాలకే నోటీసులు, హెచ్చరికలు జారీ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే---నిబంధనల మేరకు పని చేసిన వారినే ఎక్కువగా ప్రశ్నిస్తున్నారని, కానీ విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కొందరిపై మాత్రం ఎలాంటి చర్యలు లేవన్న విమర్శలు ఉన్నాయి. ఇది యాదృచ్ఛికంగా జరుగుతోందా? లేక విధేయత--వ్యతిరేకత అనే ప్రమాణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### తనిఖీలు చేసినవారికే శిక్షలేనా?

నిబంధనల ప్రకారం సూపర్వైజర్లు, సీడీపీవోలు ప్రతి నెల కనీసం 10 అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి తనిఖీ చేయాలి. అయితే నిజంగా క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేసిన వారినే వివిధ కారణాలతో టార్గెట్ చేస్తున్నారని, కానీ ఒక్క కేంద్రానికీ వెళ్లని కొందరిని మాత్రం ప్రశ్నించడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి.ఇది కేవలం పరిపాలనా వైఫల్యమా? లేక ఉద్దేశపూర్వకంగా కొందరికి రక్షణ కల్పిస్తున్నారా? అన్న సందేహాలు బలపడుతున్నాయి.

### బదిలీ లెటర్ చింపివేత.. అధికార ధిక్కారమా?

కదిరి సీడీపీవో కారణంగానే పత్రికల్లో వార్తలు వచ్చాయంటూ సమావేశంలో బహిరంగంగా వ్యాఖ్యలు చేసి, బదిలీ కోరుతూ ఇచ్చిన లెటర్ను అందరి ముందే చింపివేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది నిజమైతే---ఇది కేవలం పరిపాలనా దుర్వినియోగం మాత్రమే కాదు, ఉద్యోగుల హక్కులపై బహిరంగ దాడిగా పరిగణించాల్సిన అంశం. ధర్మవరం




క్లస్టర్ లోని సూపర్వైజర్ల తో పాటు ఇతర ప్రాంతాలలోని మరి కొందరి నుంచి ఖాళీ పేపర్లపై సంతకాలు చేయించుకుని వారిని బెదిరింపులకు గురి చేస్తుండడం ఎంతవరకు సమంజసం అనే వాదన ఆ శాఖలో వినిపిస్తోంది.

### కోట్ల నిధుల మధ్య లక్షలు మాయమయ్యాయా?

ఐసిడిఎస్ అనేది చిన్న శాఖ కాదు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పోషణకు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు కేటాయిస్తున్నాయి. జిల్లాకు వివిధ పథకాల కింద సుమారు రూ.2 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరైనట్లు సమాచారం.ఇలాంటి సందర్భంలోనే---7 నెలల కాలంలో నెలకు సగటున రూ.10 లక్షల వరకు అక్రమంగా వెనకేసుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవి ఆరోపణలే అయినప్పటికీ, వాటిని కొట్టిపారేయడానికి ఆధారాలు చూపించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపైనే ఉంది.

### బెదిరింపుల ఆరోపణలు.. ఎవరికీ రక్షణ?

"నా మీద మాట్లాడితే అంత చూస్తాను" అన్న మాటలు వినిపించాయన్న ఆరోపణలు శాఖలో భయాన్ని మరింత పెంచినట్లు సమాచారం. ప్రభుత్వ శాఖలో ఉద్యోగులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయలేని పరిస్థితి ఏర్పడితే, అది ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర సంకేతమే.

### రాజకీయ సంబంధాలపై నైతిక ప్రశ్నలు

గతంలో తిరుపతిలో పనిచేసిన సమయంలో లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై జైలు జీవితం గడిపిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఇటీవల పరామర్శించిన ఘటన ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఒక బాధ్యతాయుతమైన అధికారి రాజకీయ నాయకులతో ఈ స్థాయిలో మమేకం కావడం నైతికంగా ఎంతవరకు సమంజసం? అన్న ప్రశ్నలు సహజంగానే వస్తున్నాయి. లిక్కర్ స్కాం నిందితుడిని పరామర్శించడం పట్ల కూటమి నాయకులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు.

### కన్నీళ్లు.. రక్షణ కవచమా?

మీడియా విమర్శలపై "మహిళగా నాపై జాలి లేకుండా రాశారు" అంటూ భావోద్వేగానికి లోనవడం, ఏడ్చి చెప్పుకోవడం---ఇవి విమర్శలకు సమాధానమా? లేక బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నమా? అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

### ఇప్పుడు అవసరం ఏమిటి?

ఇక్కడ ఒక విషయం స్పష్టం---ఇవి ఆరోపణలే. కానీ ఆరోపణలు వస్తున్న స్థాయి, సంఖ్య, తీవ్రతను దృష్టిలో ఉంచుకుంటే, ?? స్వతంత్ర విచారణ
?? నిధుల వినియోగంపై ఫోరెన్సిక్ ఆడిట్
?? ఉద్యోగుల వాంగ్మూలాల రికార్డింగ్
?? పరిపాలనా ప్రవర్తనపై సమీక్ష అత్యవసరం.

### అధికార యంత్రాంగం మౌనం ఎందుకు?

ఇంతటి ఆరోపణలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు జిల్లా పరిపాలన గానీ, మహిళాశిశు సంక్షేమ శాఖ గానీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడం, శాఖ రాష్ట్ర డైరెక్టర్ కు ప్రాజెక్టు డైరెక్టర్ బంధుత్వము ఉండడం వల్లనే శాఖపరమైన చర్యలకు వెనుకడుగు వేస్తున్నారనే అనుమానాలు పలువురిలో రేకెత్తిస్తున్నాయి. ఈ మౌనం ప్రశ్నలకు సమాధానమిస్తుందా? లేక మరిన్ని సందేహాలకు దారితీస్తుందా? వేచి చూడాలి మరి.

## ఫిబ్రవరి 21నుంచి 28 వరకు గవి మఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### అందరి సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేద్దాం
### జిల్లా దేవదాయ శాఖ అధికారి, గవి మఠం సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణములోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు, , యావన్మంది ప్రజల సమన్వయంతో విజయవంతం చేద్దామని జిల్లా దేవదాయ శాఖ అధికారి, గవి మఠం సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ అధ్యక్షతన ప్రస్తుత 8వ పీఠాధిపతి జగద్గురు చెన్న బసవ రాజేంద్ర స్వాములు, ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వాములు చేతుల మీదుగా గవి మఠం చంద్రమౌళీశ్వర స్వామి వారి మహా రథోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెదేపా, బిజెపి, జనసేన నాయకులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ మాట్లాడుతూ గవి మఠం బ్రహ్మోత్సవాలు 2026 ఫిబ్రవరి 21వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా అడ్డ పల్లకి మహోత్సవం ఫిబ్రవరి 24వ తేదీ శ్రీ జగద్గురు చెన్న బసవ రాజేంద్ర స్వాములు అడ్డపల్లకి, 26వ తేదీ సాయంత్రం రథోత్సవం 27వ తేదీ లంకా దహనం 28వ తేదీ అశ్వవాహనం, వసంతోత్సవంతో రథోత్సవ వేడుకలు ముగియనున్నట్లు సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఎన్ విజయభాస్కర్, పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, పార్టీ మండల కార్యదర్శి జంగిడి గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, మోపిడి కేశన్న, కండక్టర్ తిమ్మప్ప, శంకర సుదర్శన్, పాతపేట గోవిందు, ఈడిగ జగదీష్, మాజీ ఎంపీటీసీ సుంకన్న, ఉప్పర శీన, ఎన్ నరేష్, వార్డు సభ్యులు రామాంజనేయులు, నిరంజన్ గౌడ్, వెల్ఫుల వాసుదేవుడు, నాయకులు వెల్ఫుల శ్రీనివాసులు, చాబాల ఎర్రి స్వామి, బిజెపి నాయకులు మాదినేని లక్ష్మీనారాయణ, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్, పాటిల్ రాజశేఖర్ గౌడ్, వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు గవి మఠం సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.





## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు

డి. హిరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవతో మొదలుకొని, కుంకుమార్చన, ఆకు పూజ, వెండి కవచలం కరణ, తదితర ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 60లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట



వారం వారం లక్షల రూపాయల చెక్కులను అందజేస్తున్నాం

అడుగడుగునా అభివృద్ధికి అడ్డుపడుతున్న వైసిపి నాయకులు

త్వరలోనే బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తాం

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 60 మందికి మంజూరైన రూ.60 లక్షల చెక్కులను పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో శనివారంబాధితులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఆరోగ్యపరంగా ఇబ్బంది తలెత్తి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద అర్హత కానీ చికిత్సలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారం వారం లక్షల రూపాయల చెక్కులను అందజేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వం ఈ 19 నెలల కాలంలో రూ.3.58 కోట్ల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు కదిరి నియోజకవర్గంలో అందజేశామని, ఇదొక రికార్డ్ అంటూ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్న ట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిపక్షాలు కులాలు మతాల మధ్య వ్యక్తిగతంగా లేనటువంటి అబద్ధాలు నిందలు వేయడం, తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. వాస్తవాలకు దగ్గరగా రాజకీయాలు చేయలేని స్థితిలో వైసిపి ఉందంటూ తప్పుపట్టారు. వైసీపీ నాయకులు ఊరోళ్ల ఆస్తులపై పడి ఏడవడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. కొన్ని రోజులు ఆలస్యమైనా చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఎమ్మెల్యే తెలిపారు. రూ.252 కోట్లతో చేపడుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొస్తామని, వైసిపి నాయకులు భూములు అక్కడ ఉండటం వల్ల ఆలస్యం అవుతుందని, గత నాలుగు రోజుల క్రితం కోర్టులో వారు వేసిన పిటిషన్ను కొట్టివేయడం జరిగిందన్నారు. పట్టణంలో ఇప్పటికే ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టామని వివరించారు. 6, మెజార్టీ అని పదేపదే మాట్లాడుతున్నారు.. మీరు చేసే తప్పుడు పనులకు మేము చేసే అభివృద్ధి కార్యక్రమాలకు 6వేలు కాదు కదా 60 వేలు కావచ్చని విషయాన్ని గుర్తుంచు కోవాలంటే ఎమ్మెల్యే కందికుంట వైసీపీ నాయకులకు హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరూ వివరాలు నమోదు చేసుకోవాలి

### ఎంపీడీవో పోలప్ప



**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహిస్తోందని, కదిరి మండల వ్యాప్తంగా కుటుంబాల ప్రజలు మీ వద్దకు వచ్చిన సచివాలయ ఉద్యోగుల ద్వారా తమ వివరాలను నమోదుచేసుకోవాలని ఎంపీడీవో పోలప్ప కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ మీరు అందుబాటులో లేకపోయినట్లయితే మీ సచివాలయానికి వెళ్లి మీ సచివాలయ సిబ్బంది వద్ద మీ కుటుంబ సమగ్ర వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. పై సర్వే ఆధారంగా భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ ఫ్యామిలీ కార్డును మంజూరు చేయనుందని వివరించారు. అన్ని సంక్షేమ పథకాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డు మాత్రమే ప్రామాణికం కానందుని, ఈ విషయాన్ని తప్పనిసరిగా ప్రతి ఒక్కరు గమనించి కుటుంబ సమగ్ర సర్వే చేయించుకోవాలని ప్రజలకు ఎంపీడీవో సూచించారు.

## విద్యా ర్థులకు ఉపకరణాలు పరికరాలు అందజేత



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని కాళసముద్రం హైస్కూల్ లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు దుర్గం క్రిష్ణవేణి కుమారుడు పుట్టినరోజును పురస్కరించుకుని శనివారం పాఠశాలలోని 202 మంది విద్యార్థులకు ప్యా డ్స్, కంపార్సు పెట్టెలు ఇతర ఉపకరణాలను ప్రతి విద్యార్థికి అందజేశారు. ఉపాధ్యాయురాలు క్రిష్ణవేణి కి విద్యార్థులకు పాఠాలు వినూత్నమైన బోధనతో చేయడమే కాకుండా, వారికికావాల్సిన వాటిని ఎప్పటికప్పుడు అందజేస్తున్నారు. అందుకే ఆమెకు ఇప్పటికే మూడు సార్లు ఉత్తమ టీచర్ అవార్డులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రిష్ణవేణి భర్త ఆర్టీసీ రిటైర్డ్ అసిస్టెంట్ మేనేజర్ హరి మోహన్ పాల్గొని పిల్లలు వస్తువులను పంచారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బికారిబేగ్, మునే నాయక్, శేఖర్ రెడ్డి, చలపతి, రాంబాబు, సాయి, అనిత, లావ ణ్య, అరుణ రేఖ, మునేనాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిష్ణవేణి దంపతులకు స్కూల్ యాజమాన్యం వారు సన్మానం చేశారు.

## నూతన తాగునీటి పైపు లైన్ పనులు ప్రారంభించిన సర్పంచ్ డేగల లలితమ్మ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో నూతన తాగునీటి పైపు లైన్ పనులను సర్పంచ్ డేగల లలితమ్మ,రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రారంభించారు.పాత పైప్ లైన్ పాడైపోవడంతో తాగునీటికి సమస్య ఎర్పడిందని సర్పంచ్ డేగల లలితమ్మ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి మండల అధికారులకు ఆదేశాలు జారీ చేసి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నూతన పైపులైన్ కోసం భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. పైపులైన్ ఎర్పాటుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కి గుమ్మేపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డేగల శ్రీనివాసులు,లక్ష్మమయ్య,ఆదిరెడ్డి,ఆదినారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున, నాగభూషణ ఆచారి, ఓబయ్య, వడ్డే శివ,రోశయ్య ప్రకాష్ ,శ్రీరాములు,డేగల హరీష్ ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల మానసిక శారీరక వికాసానికి యోగా వరం




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మానసిక, శారీరక, వ్యక్తిత్వ వికాసానికి ఆరోగ్యవంతమైన జీవన విధానానికి, చిన్నారులు నిరంతర యోగ సాధన ఒక వరంలాంటిదని అంతర్జాతీయ యోగా గురువు నరేష్ బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక పివిఎస్ పాఠశాలలో విద్యార్థులకు యోగా సాధన వాటి ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు నరేష్ బాబు మాట్లాడుతూ మారిన ఆహారపు, దైనందిన అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం, ఒత్తిడి, ఆందోళనలు సరైన మార్గనిర్దేశం లేకపోవడం వలన చిన్నారులు మానసిక ఒత్తిడి కి, ఆందోళనలకు గురవుతున్నారని, శారీరక శ్రమ లోపించడం శరీర ధృడత్వానికి వీలు కల్పించే క్రీడలు, కసరత్తులు వంటి వాటికి దూరం కావడం వలన మానసికంగా, శారీరకంగా బలహీన పడడం జరుగుతోందన్నారు. క్రమబద్ధమైన దినచర్యలు, నిరంతర యోగసాధన ద్వారా శారీరక మానసిక దృఢత్వం, సంపూర్ణ ఆరోగ్యం, ఒత్తిడి, అలసట, ఆందోళనలు తగ్గి మానసిక శారీరక ప్రభుత్వం ఏకాగ్రత భావోద్వేగాల నియంత్రణ పొంద వచ్చన్నారు. ఆరోగ్య రక్షణ, శరీర పటుత్వానికి వీలు కల్పించి యోగాసనాలు వివరాలు వాటి అభ్యసన విద్యార్థులకు ప్రదర్శించి వారి చేత సాధన చేయించారు. ప్రతి చిన్నారి తన నిత్య జీవితంలో యోగా సాధన ఒక భాగంగా అలవర్చు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీవీఎస్ పాఠశాల చైర్మన్ పివి నాయుడు, పాత్రేయుడు, ప్రతాప్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొ న్నారు. అనంతరం యోగా గురు నరేష్ బాబును ఘనంగా సత్కరించారు.

## ప్రైవేటు ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు



**సోమందేపల్లి ,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం సోమందేపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ప్రైవేట్ ప్రథమ చికిత్స కేంద్రాలను తాసిల్దార్, ఎంపీడీవో, మండల వైద్యాధికారి, ఎస్సై తదితరులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ చికిత్స కేంద్రాలు ప్రభుత్వ ఆదేశాలు, నిర్దేశించిన నిబంధనలు ప్రకారం క్లినిక్ లో నిర్వహించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా ప్రథమ చికిత్స కేంద్రాలలో గ్రూపులకు అందిస్తున్న చికిత్సలు వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వైద్యాధికారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఉన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

**ఎన్ పికుంట, మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద శనివారం శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, కైవారం ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెస్ జై యరామ్, బలిజ రాయల్స్ ఆధ్వర్యంలో వైభవంగా ఆవిష్కరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిమ్మమ్మమర్రిమానులో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటు చేయడంలో ఆ గ్రామ బలిజ కులస్తులు, కృష్ణమూర్తి ఇతరులు సహకారముతో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం. శ్రీకృష్ణదేవరాయల పరిపాలనలో చేపట్టిన అభివృద్ధి, చెరువుల నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలపై పలువురు సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా మర్రిమానులో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ



ఆవిష్కరణ సందర్భం గా కర్ణాటక చెందిన కైవారం ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెస్ జయరామ్ రాకతో మహిళలు కోలాటంతో స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటుచేసిన సమా వేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ తిమ్మమ్మ మర్రిమాను లో మహా శివరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా రెట్టింపుగా నిర్వహించాలని దృఢ సంకల్పంతో ఉన్నట్లు చెప్పారు. దీంతోపాటు రానున్న రోజుల్లో మర్రిమానులు 200 అడుగుల శివుని విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు మర్రిమానులో చేపట్టబోయే అభివృద్ధి ,అవసరమైన సదుపాయాలు, ఏర్పాట్లు, చేసే విధంగా సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఆహ్వానితులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బలిజ అభిమానులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి కుడో పోటీలలో బంగారు పతకం సాధించిన కదిరి విద్యార్థి

**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి కుడో మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ కు పోటీల్లో కదిరికి చెందిన విద్యార్థి షహజాద్ అండర్ 14 విభాగంలో బంగారు పతకం సాధించారు. తలుపుల మండలం లోని ఉడుముల కుర్తి హరిప్రసాద్ ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో కదిరి నారాయణ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న షహజాద్ అండర్ 14 విభాగంలో మొదటి బహుమతి బంగారు పతకం సాధించి, మే నెలలో పూణే నందు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. అత్యంత కఠినమైన పోటీలో బంగారు పతకం సాధించిన చాలా సంతోషకరమైన విషయమని విద్యార్థి ఫిజికల్ డైరెక్టర్ హరి ఆధ్వ ర్యంలో ప్రత్యేకమైన శిక్షణ తీసుకుని విద్యార్థి బంగారు పతకం సాధించాడు. బంగారు పతకం సాధించిన విద్యార్థి పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## ప్రైవేట్ క్లినిక్‌లు తనిఖీ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తహసిల్దార్ రవి నాయక్, వైద్యాధికారి అలేఖ్య ఆధ్వర్యంలో శనివారం పలు ఆర్ఎంపీల ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ నియమ, నిబంధనలు మేరకు ప్రథమ చికిత్సా లయం బోర్డును ఏర్పాటు చేసుకొని, అర్హత పత్రాన్ని కలిగి ఉండాలని, ప్రథమ చికిత్స కొరకు విచ్చేసే రోగులకు ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్ పెట్టడం, అబార్షన్లు, కాన్పులు చేయడం నిబంధనలకు విరుద్ధమని అటువంటి వారిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ రమణ, పీసీ అమ్మజాన్, ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, వీఆర్ఏలు పతి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# రావులచెరువులో 'మీ భూమి-మీ హక్కు'

**రైతుల భూములకు రాజముద్రతో రక్షణ**
**మంత్రి సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్** ధర్మవరం రూరల్ మండలం, రావులచెరువు గ్రామంలో 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం కింద ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్,ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రైతులకు పూర్తి న్యాయం చేకూర్చడమే 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రావులచెరువు గ్రామంలో 7424.90 ఎకరాల విస్తీర్ణంలో 1848 మంది పట్టాదారులు ఉండగా, రీ--సర్వే అనంతరం గ్రామాన్ని 3712 ఖావీలుగా సర్వే చేశామని చెప్పారు.

పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములకే ఎసరు పెట్టారన్నారు. ప్రజల ఆస్తులపై ఎవరికి హక్కుల ఉండవని స్పష్టంగా రాజముద్ర వేసి పాసుపుస్తకాలు అందజేస్తున్నారన్నారు. మరోవైపు రావులచెరువుకు ఇప్పటికే నీరందించేలా చేశామని.. ఇప్పుడు ఎర్రగుంటపల్లి, సంగాల చెరువులకు కూడా నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ చొరవ తీసుకుని చెరువులకు నీరు వచ్చేలా చూడాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సత్యకుమార్ కూడా కచ్చితంగా నీరు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు..చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ, మీ భూమి -- మీ హక్కు కార్యక్రమం రైతులకు నిజమైన న్యాయం చేకూర్చేలా, అత్యంత పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో మన ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రైతుల భూముల హక్కులను కాపాడడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేష్, ఎమ్మార్వో సురేష్, మహేష్ చౌదరి , సంధి రెడ్డి శ్రీనివాసులు, చిగిచెర్ల ఓబిరెడ్డి,రాష్ట్రస్థాయి డైరెక్టర్ల కమతం కాటమయ్య, రాళ్లపల్లి షరీఫ్, గొట్లూరు శ్రీనివాసులు,లక్ష్మన్న, విజయ్ సారధి, రాఘవ రెడ్డి, ఆజాద్, విజయ్ చౌదరి,రావుల చెరువు చిన్నా రెడ్డి, భాస్కర్ చౌదరి,జంగం నరసింహులు, అమర సుధాకర్,రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అట్టహాసంగా
## టీడీపీ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:**మండల కేంద్రంలో సాయిబాబా గుడి కళ్యాణ మండపం నందు తెలుగుదేశం పార్టీ ఆరు మండలాల కన్వీనర్ల ప్రమాణస్వీకారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు , ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి , ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ,రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు , అబ్జర్వర్ పర్వీన్ తాజ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు .
జిల్లా అధ్యక్షుడు ఆరు మండలాల నియమింపబడిన కన్వీనర్ల తో ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడిబండలో ఉచిత కంటి ఆపరేషన్లు



**గుడిబండ మేజర్ న్యూస్:**గుడిబండ మండల కేంద్రంలో జ్ఞాన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప లాయర్ శివకుమార్ షబ్బీర్ వరప్రసాద్ వైద్య సిబ్బంది మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరంలో వచ్చిన ప్రజలకు మండలం నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే జ్ఞాన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను శాలువా కప్పి వారిని సన్మానించారు.

## చిన్నారులకు బంగారు,వెండి పతకాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** బుక్కరాయసముద్రం మండలం బోడిగాని దొడ్డి, ప్రాథమిక పాఠ శాల చిన్నారులు బంగారు భవిష్యతకు చిత్రకళ ఎంతో తోడ్పాటు తుంది. అదేవిధంగా కళలలో రాణించినవారు. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని, ప్రధానోపాధ్యాయుడు శివయ్య అన్నారు. శనివారం బుక్కరా యసముద్రం మండలం బోడిగాని దొడ్డ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలైన చిన్నారులకు బంగారు వెండి పథకాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిన్నారులకు చిత్రకళ పోటీలలో పోటీలను అనంతపురంలోని రెయిన్ బో ఆర్ట్ స్కూల్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులకు ఆర్ట్ స్కూల్ అధినేత ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎల్. ఆర్.వెంకటరమణ చేతుల మీదగా బంగారు, వెండి, పతకాలను చిన్నారులకు అందజేశారు. కార్యక్రమంలో క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ, గుంటూరు వారి స్వయక్త ఆధ్వర్యంలో జరిగింది. పాఠశాల ఉపాధ్యాయ బృందం గాయత్రీ, శైలజ, అంజలీదేవి, పరిమళ, రోటరీ పురం కాంప్లెక్స్ సి. ఆర్ ఎం.టి రాము,ప్రదీప్, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బృందాన్ని కి బుక్కరాయసముద్రం మండలం విద్యాధికారాల నవీదా,లింగా నాయక్, శుభాకాంక్షలు తెలియజేశారు.

## హత్య కేసులో నలుగురు అరెస్టు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం కొలగనహళ్లి గ్రామంలో ఈ నెల 1వ తేదీ కావాలి రమేష్ హత్యకు గురయ్యారు. ఈ కేసులో శనివారం కనేకల్ మండలం కనేకల్ క్రాస్ ఆర్డిటి ఆస్పత్రి సమీపంలో నలుగురిని అరెస్ట్ చేసినట్టు రాయదుర్గం సీఐ వెంకటరమణ, బొమ్మనహాల్ ఎస్సై నబి రసూల్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. హత్య కేసులో కావలి మహేంద్ర, కావలి తిప్పేస్వామి, బోయ రమేష్, హరిజన సోమశేఖర్ వీరి నలుగురిని అరెస్ట్ చేస్తామని ఆయన తెలిపారు. హత్యకు ఉపయోగించిన వేటకొడవలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ హత్య అక్రమ సంబంధం వల్లే హత్య జరిగిందన్నారు. హత్య చేసిన నలుగురిని కోర్టులో హాజరు పరుస్తామని వారు తెలిపారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



**ధర్మవరం, మేజర్ న్యూస్** ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలోని హైస్కూల్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు శనివారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ పాల్గొన్నారు.గతంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన కంటి వైద్య పరీక్షల్లో భాగంగా, దృష్టి లోపంతో ఇబ్బంది పడుతున్న ఏడుగురు విద్యార్థులను వైద్య బృందం గుర్తించింది. వారికి ప్రభుత్వం ఉచితంగా అందజేసిన కంటి అద్దాలను వైద్యాధికారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ: విద్యార్థులు ఈ అద్దాలను క్రమం తప్పకుండా వాడాలి."ఈ కార్యక్రమంలో ఆప్తోల్మిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, హెడ్మాస్టర్ జగన్నాథం, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించం: డాక్టర్ రవి నాయక్

**చెన్నేకొత్తపల్లి: మేజర్ న్యూస్** మండల కేంద్రంలో శనివారం అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి క్లినిక్‌లపై జేఏసీ బృందం కొరడా ఝుళిపించింది.వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ నేతృత్వంలో తహసీల్దార్, ఎంపీడీవో మరియు ఎస్సైలతో కూడిన బృందం స్థానికంగా ఉన్న మూడు క్లినిక్‌లను తనిఖీ చేసింది. ఈ తనిఖీల్లో జనత క్లినిక్, భూమిక క్లినిక్ లలో ఆర్.ఎం.పిలు నిబంధనలు అతిక్రమించి వైద్యం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అర్హత లేకపోయినప్పటికీ రోగులకు సెలైన్ బాటిల్స్ ఎక్కించడం, ఇంజక్షన్లు మరియు స్టెరాయిడ్లు వాడుతుండటంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చికిత్స అందిస్తున్న సదరు క్లినిక్‌లను తక్షణమే సీజ్ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారుల రాకను గమనించిన మరికొందరు ఆర్.ఎం.పిలు క్లినిక్‌లు మూసివేసి పరారయ్యారని, వారిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణం జానకి చారిటబుల్ ట్రస్ట్ గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. వారి ఆహ్వానం మేరకు మాజీ ఎంపీపీ శ్రీమతి నిమ్మల విద్యాధరణి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. జానకి చారిటబుల్ ట్రస్ట్ వారితో కలసి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, బుక్స్, ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్య అభివృద్ధికీ దాతలు చేస్తున్న సహాయం హర్షనియమన్నారు. ఈ కార్యక్రమంలో జానకి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రెడ్డి రాజు, బైసాని శ్రీనివాస్ గుప్తా, అన్నపూర్ణ ఆదినారాయణ, మాజీ ఎంఈఓ శ్రీరాములు, గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం మాలతి, వృషభ దేవుడు, రమేష్, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా మట్టి, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు
**- సిఐ రాఘవన్**



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టి, ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పెనుగొండ సీఐ రాఘవన్, తహసిల్దార్ ఉదయ శంకర్ రాజు ట్రాక్టర్ డ్రైవర్లను హెచ్చరించారు. శనివారం రొద్దం తహసిల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇసుక, మట్టి అవసరమున్నవారు సచివాలయంలో పేరు నమోదు చేసుకుని ప్రభుత్వ అనుమతితో తరలించుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక డంపు చేస్తే టన్నుకు 2వేలు జరిమానా విధిస్తామన్నారు. ట్రాక్టర్లు పట్టుబడితే మొదటిసారి రూ.10వేలు, రెండవసారి రూ.20వేలు, మూడవసారి దొరికితే ట్రాక్టర్లను సీజ్ చేసి రెండు సంవత్సరాలు జైలుకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఉదయ శంకర్ రాజు, సిఐ రాఘవన్, ఎస్సై వీరాంజనేయులు, మైన్స్ అధికారి ఖాజావలి పాల్గొన్నారు.

## నేటి నుండి గుంటూరు-తిరుపతి రైళ్లకు జమ్మలమడుగు...కోయిలకుంట్లలలో హాల్టింగ్.

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** గుంటూరు-తిరుపతి-గుంటూరు మధ్య తిరిగే రైలు సర్వీసులకు ప్రయాణీకుల సౌకర్యార్థం జమ్ముల మడుగు,కోయిలకుంట్ల రైల్వే స్టేషన్ లలో హాల్టింగ్/స్టాపింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.
దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని నంద్యాల-ఎర్రగుంట్ల-నంద్యాల సెక్షన్ లో తిరుగుతున్న గుంటూరు-తిరుపతి-గుంటూరు మధ్య తిరిగే నంబర్ 17261/62 రైలు సర్వీసుల ను ప్రయాణీకుల సౌకర్యార్థం ఈనెల 08 ఆదివారం నుండి ప్రయోగాత్మకంగా ఆరు మాసాల కాలానికిగాను జమ్మలమడుగు,కోయిలకుంట్ల స్టేషన్ లలో హాల్టింగ్/స్టాపింగ్ కల్పించినట్లు తెలిపారు. తదుపరి ప్రయాణీకుల డిమాండ్, తద్వారా రైల్వేకువచ్చే రాబడిలను దృష్టిలో ఉంచుకొని ఈస్టేషన్లలో, ఈరైళ్ళ నిలుపుదలపై జోనల్ అధికారులు తుదినిర్ణయం తీసుకుంటారని సంబంధిత అధికారులు వెల్లడించారు.

# విద్యాంజలి పై అవగాహన కార్యక్రమం...

**కూడేరు మేజర్ న్యూస్:** కుడేరు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు విద్యాంజలి 2.0 కార్యక్రమం మీద ఒకరోజు శిక్షణ కార్యక్రమం కుడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాంజలి 2.0 అనే కార్యక్రమం గత ఐదారు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం యొక్క పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సమాజాన్ని మరియు ఎంతో అభివృద్ధి చెందిన వ్యక్తులను పాఠశాలలో భాగస్వామ్యం చేసే దిశగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు ముఖ్యంగా పూర్వ విద్యార్థులు, దాతలు ఎవరైనా తమ సహాయ సహకారాలను అందించే నప్పుడు విద్యాంజలి పోర్టల్ లో ప్రధానోపాధ్యాయులు తగిన వివరాలను ఇందులో నమోదు చేసి వారు చేపట్టే కార్యక్రమాలను వివరించడం జరుగుతుందని అన్నారు పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు మరియు డిజిటల్ పరికరాలు అనగా కంప్యూటర్లు, మైక్ సెట్ లు స్మార్ట్ టీవీలు, ఇలాగే ఏ రకమైన వస్తువులను



దాతలు ప్రభుత్వ పాఠశాలలకు సమకూర్చవచ్చు అని అన్నారు. అంతేకాకుండా శిక్షణ కార్యక్రమాలను సైతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు గౌస్ మహమ్మద్ సాయి కృష్ణ , ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి ఆంజనేయులు, రవిశంకర్, కవిత, రిసోర్స్ పర్సన్ లు మోహన్, దాదులురయ్య తదితరులు పాల్గొన్నారు

# కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు కు ఘన స్వాగతం

**కదిరి, మేజర్ న్యూస్ :** కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పదోన్నతి పై కోనసీమ నుంచి వచ్చిన రాఘవ కుమార్ శనివారం మొదటిసారిగా కదిరి డిపో ను సందర్శించారు. ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం



అనంతరం కదిరి బస్టాండ్ కి వచ్చారు. బస్టాండ్ నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు ఎన్.వి.రమణ, బైరిశెట్టి, రామకృష్ణ, సురేంద్ర, అజీజ్, ఈశ్వర్ రెడ్డి, విశ్వనాథ్, రవికుమార్, తదితరులు ఘనంగా స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేశారు. కదిరి డిపో సమస్యలు, బస్టాండులో ప్రయాణికులకు కావాల్సిన సౌకర్యాలు వారి దృష్టికి తీసుకెళ్లారు. సందర్భంగా బస్టాండ్లో స్టాల్స్, మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్-చార్జి డిపో మేనేజరు రామ కృష్ణకు బస్టాండు లో ప్రయాణికుల సౌకర్యాల కల్పన పైన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్, హరిత, సివిల్ ఇంజనీర్ అధికారులు సురేంద్ర బాబు, రాంబాబు, రిటైర్డు ఉద్యోగుల సంఘం హరి మోహన్, బాషా, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధిత కుటుంబాలకు చేయూత

## -ప్రజల కష్టసుఖాల్లో అండగా ప్రభుత్వం: ముంటిమడుగు కేశవరెడ్డి

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం పేదలు, బాధితుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తూ అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పథకంలో భాగంగా, ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గార్లదిన్నె కు చెందిన ఆదికి రూ. 40,248/- ఇల్లూరు గ్రామానికి చెందిన రాఘవేంద్రకి రూ. 42,601/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను



ముంటిమడుగు కేశవరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిన మాట్లాడుతూ... ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ముఖ్యంగా అనారోగ్యం, ప్రమాదాలు వంటి అనుకోని పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కన్వీనర్ పాండు ప్రమాణ స్వీకారోత్సవం

## ఘనంగా సత్కరించిన టీడీపీ నాయకులు

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** మండల కన్వీనర్ పాండు ప్రమాణోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బండి కొండయ్య, డీలర్ నారాయణస్వామి పాల్గొని పాండును పూల మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి కొండయ్య మాట్లాడుతూ.. పార్టీ బలోపేతంలో మండల కన్వీనర్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, పాండు తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి, పార్టీని ప్రజల్లో మరింత బలంగా నిలపాలని ఆకాంక్షించారు.



# ప్రథమ చికిత్స కేంద్రాలు తనిఖీ

**ఎన్ పి కుంట, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రథమ చికిత్స కేంద్రాలను యాక్షన్ కమిటీ బృందం శనివారం మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తహసిల్దార్ దేవేంద్ర నాయక్, ఎస్ఐ కృష్ణమూర్తి, వైద్యాధికారులు ఆనంద్



వర్ధన్, బాలాజీ నాయక్ ప్రథమ చికిత్స కేంద్రాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చికిత్స కేంద్రాలలో కాలం చెల్లిన మందులు నిల్వ ఉంచరాదని, నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేయరాదని, అలాంటి వారిపై షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు.

# వైసిపి ఫ్యాక్షనిజం, రౌడీయిజంను ప్రోత్సహిస్తోంది

## ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకుపోతోంది.

**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** సోమందేపల్లి మండలంలోని తుంగోడు పంచాయతీ కావేటినాగేపల్లి నందు రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈ డబ్ల్యూఎస్ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు సిసి రోడ్ ప్రారంభించడం జరిగింది. అదే విధంగా వెలిదడకల పంచాయతీ పత్తి కుంటపల్లి గ్రామం నందు సీసీ రోడ్డు పనులు



ప్రారంభించారు. అదేవిధంగా ఆ గ్రామంలో నీటి సమస్య ఉన్నందువల్ల బోర్ కూడా వేయడం జరిగింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమం వైపు దూసుకుపో తుంటే.. వైఎస్ఆర్సిపి పార్టీ గ్రామాలలో ఫ్యాక్షనిజం రౌడీయిజం ప్రోత్సహి స్తుందంటూ ఆరోపించారు. ప్రజలు విషయాన్ని గమనించి అభివృద్ధి వైపు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సిద్ద లింగప్ప, మాజీ సర్పంచులు సోమశే ఖర్ రెడ్డి, సూర్యనారాయణ, నాయకులు రామచంద్ర, పంచాయతీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, రామచంద్ర, సురేష్, క్లస్టర్ ఇంచార్జి మద్దిలేటి, అనిల్, డీలర్ తిప్పన్న, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బి.మోహన్, బూత్ కన్వీనర్ రాజు, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ..

**లేపాక్షి మేజర్ న్యూస్ :** హిందూపురం శాసనసభలు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లేపాక్షి మండలంలో నలుగురి లబ్ధిదారులకు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద చెక్కులను అందించడం జరిగింది, ఈ సందర్భంగా ఆ నలుగురు



గాను నాలుగు 4,35,397 రూపాయలు మంజూరైనట్లు నాయకులు తెలిపారు, ప్రజల సౌకర్యార్థ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఎప్పుడు ముందుంటారని నాయకుల పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పిఏలు వీరయ్య, బాలాజీ, లేపాక్షి మండల కన్వీనర్ అభిలాష్, నాయకులు మారుతి ప్రసాద్, ఎంపీటీసీ గంగాధర్, శివశంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, నాగరాజు, సతీష్, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి...

**లేపాక్షి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట బీమా పథకాలు వర్తియాలంటే ఫార్మర్



రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఏవో శ్రీలత పేర్కొన్నారు, మండల వ్యాప్తంగా పీఎం కిసాన్ కు అర్హత అయిన రైతులు 6339 మంది కాగా , ఇప్పటివరకు 5201 మంది మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మిగిలిన 1138 మంది రైతులు ఇంకా నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు, వీరు వన్ బి, ఆధార్, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకుని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్తే వారు నమోదు చేస్తారని తెలిపారు , మండల వ్యాప్తంగా 1300 ఎకరాలలో ఈ పంట నమోదు చేయడం జరిగిందని తెలిపారు , పంట వేసిన ప్రతి రైతు ఈనెల 20 తేదీలోపు నమో చేసుకోవాలని అగ్రికల్చర్ అధికారి శ్రీలత పేర్కొన్నారు.

# 17 మంది జూదరులు అరెస్ట్... డీఎస్పీ హేమంత్ కుమార్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** శనివారం పట్టణ శివారులోని తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి 17 మంది జూదరులను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి హేమంత్ కుమార్ తెలిపారు. తమకందిన సమా చారం మేరకు పట్టణ శివారులోని ఇంటిలోగుట్టుగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై పట్టణ సీఐ శివరాముడుతో కలిసి దాడులు నిర్వహించి 17 మంది జూదరులను అదుపులోకి తీసుకుని, వారినుంచి రూ. 68,650లు నగదు, 15 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ మేరకు జూదరుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



# ప్రకృతి, రైతులకు వరం సేంద్రియ ఎరువులు వాడకం

## డాక్టర్ రామసుబ్బయ్య



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** సేంద్రియ ఎరువుల వినియోగం వలన రైతుల ఖర్చుతగ్గుతుందని, భూసార పరిరక్షణ, అధిక దిగుబడి, ప్రకృతి సమతుల్యతకు ఉపయోగపడుతుందని పుట్టపర్తి ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని కాకర్ల కుంట్లపల్లి లో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా రామసుబ్బయ్య మాట్లాడుతూ అవసరంగా హెచ్చు మోతాదులో రసా యన ఎరువుల వినియోగం వలన భూసారం కోల్పోవడం, ప్రకృతి సమతుల్యత దెబ్బతినడం, పంట దిగుబడుకు తగ్గిపోవడం జరుగుతుందని వినియోగం వలన రైతులు అధిక ఆర్థిక భారానికి గురికావాల్సి వస్తుందన్నారు. సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రతి రైతు చేపట్టాలని సూచించారు. పశువుల ఎరువు, వర్మీకంపోస్టు, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులను వినియోగించడం వలన భూసారం పెరుగుతుందని రైతులకు సాగు వ్యయం తగ్గుతుందని, అధిక దిగుబడులు సాధించవచ్చని, ప్రకృతి సమతుల్యత కాపాడే అవకాశం లభిస్తుందని తెలిపారు. అలాగే పంటల సమగ్ర సస్యరక్షణ పాటించి అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. అనంతరం గ్రామంలో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర, విస్తరణ అధికారి లక్ష్మీనారాయణ, అంజిబాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణ కోసం కృషి చేయాలి : కలెక్టర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – బాల్య వివాహాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. బాల్య వివాహాలపై జిల్లా స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించడం కోసం రూపొందించిన బాల్య వివాహ విముక్తి రథంను జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2030 నాటికి దేశంలో బాల్యవివాహాలు జరగకుండా, బాల్య వివాహ రహిత దేశాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు.ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. దేశంలో బాల్యవివాహాలు జరుగుతున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం 6 వ స్థానంలో ఉందని,వీటిని తగ్గించి బాల్య వివాహరహిత జిల్లాగా అందరం కలిసి రూపొం దించుకుందామన్నారు.18 సంవత్సరముల లోపు బాలికలను బడిలోనే ఉంచి చదువు కొనసాగించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు ఎవరికైనా సమాచారము ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కు, పోలీసు వారి 112 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని, అదేవిధంగా బాల్యవివాహాల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రత్యేకమైన రక్షణ యంత్రాంగాలు ఉన్నాయన్నారు.రక్షణ యంత్రాంగాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలను నివారించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా బాల్య వివాహ నిషేధ అధికారులను నియమించిందని,ఆ అధికారులకు ప్రత్యేకమైన అధికారాలను కూడా ఇచ్చిందన్నారు.అ అధికారులకు బాల్య వివాహ సమాచారాన్ని ఎక్కడికక్కడ తెలుపుతూ గణనీయంగా బాల్య వివాహాలు తగ్గించాలని పిలుపునిచ్చారు.



# సంఘాల సహకారం లేనిదే బ్యాంకు అభివృద్ధి జరగదు..

**జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి...**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సహకారం లేనిదే బ్యాంకు అభివృద్ధి జరగదని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం నందు చైర్మన్ అధ్యక్షతన సింగల్ విండో అధ్యక్షులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ సింగల్ విండో అధ్యక్షుల సామర్థ్యాన్ని గుర్తించి ప్రభుత్వం మనకు అవకాశం ఇచ్చిందని, సంఘాలను ముందుకు నడిపించడానికి అందరూ కృషి చేయాలన్నారు. నియమ నిబంధనల ప్రకారం సంఘాలను నడపాల్సి ఉందని, మన నిర్ణయాలు నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. ఏపీ సిఎస్ యాక్ట్, బైలా, ఉద్యోగుల సర్వీస్ నిబంధనలు, హెచ్ఆర్ పాలసీలు, లోన్ పాలసీల గురించి అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సరైన నిర్ణయాలు తీసుకోకపోతే తప్పులు జరిగే అవకాశం ఉందన్నారు. మనం తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇలాంటి శిక్షణ లను ఉపయోగించు కోవాలన్నారు. సొసైటీలు అభివృద్ధి చెందాలంటే గతంలో మనం ఇచ్చిన రుణాలను వసూలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానివల్ల కొత్త రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. నాన్ క్రెడిట్ మిషన్స్ చేసుకుంటే సొసైటీలో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఎరువులు, మందులు, విత్తనాలు తదితర వాటిని అమ్మే విషయాలపై దృష్టి పెట్టాలన్నారు. సంఘాలకు అవసరమైన సహకారం అందించడానికి తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. ఈనెల 20న జిల్లా సర్వసభ్య సమావేశం జరుగుతుందని, వన్ టైం సెటిల్మెంట్ కొరకు ఆప్కాబ్ నుంచి నియమ నిబంధనలు వచ్చాయని, సమావేశంలో అప్రూవల్ తీసుకొని రైతులకు ఈ అవకాశాన్ని అందజేద్దామన్నారు. వన్ టైం సెటిల్మెంట్ ద్వారా రుణాలు రికవరీ జరిగితే రైతులకు కొత్త రుణాలను అందించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించుకుని ముందుకు వెళదామన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ వెంకటేష్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, డిసిఓ కృష్ణ నాయక్, సీఈఓ సురేఖ రాణి, పలు సొసైటీలకు చెందిన అధ్యక్షులు పాల్గొన్నారు.




# పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణలో మెరుగుదల తీసుకురావాలి..

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్..**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – శ్రీ పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణలో గణనీయమైన మెరుగుదల తీసుకురావాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సత్యసాయి జ గృహనిర్మాణం, పట్టణ మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, అక్షర ఆంధ్ర కార్యక్రమం, రైతు బజార్లు మరియు ఎన్జిటి ఆదేశాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఎన్జిటి ఆదేశాల మేరకు జిల్లాలో 100 శాతం డోర్-టు-డోర్ చెత్త సేకరణ, మూలస్థాయిలో వ్యర్థాల వేరు చేయడం, రోజువారీ శాస్త్రీయ ప్రాసెసింగ్ తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్యంపై ప్రజాభిప్రాయం ఆశించిన స్థాయిలో లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, క్యూఆర్ కోడ్ ఆధారిత ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను విస్తృతంగా అమలు చేసి ప్రజల స్పందనను సేకరించాలని సూచించారు.జిల్లాలో టిడ్కో కింద 4 ఖాదీ లకు 4,176 ఇళ్లు మంజూ రైనట్లు పేర్కొంటూ, లబ్ధిదారుల డేటాను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని, గృహ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు..ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ,డేటా ఖచ్చితత్వం, పారదర్శకతలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించం" అని స్పష్టం చేశారు.



# కొవ్వూరు నగర్‌లో తెల్లవారుజామున దొంగతనానికి యత్నం..

**స్థానికుల చాకచక్యంతో దొంగ పట్టివేత!! దేహశుద్ధి చేసిన స్థానికులు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.**అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కొవ్వూరు నగర్‌లో తెల్లవారుజామున దొంగతనానికి యత్నించిన ఘటన కలకలం రేపింది. రెండు రోజుల క్రితం తెల్లవారుజామున ఓ దొంగ ఇళ్ల ముందు వాకిళ్లు, తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి ఓ ఇంట్లోకి చొరబడ్డాడు.అయితే ఆ ఇంట్లో అప్పటికే కుటుంబ సభ్యులు ఉండటంతో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దొంగను గమనించిన కుటుంబ సభ్యులు "దొంగ.. దొంగ" అంటూ కేకలు వేయడంతో దొంగ భయాందోళనకు గురయ్యాడు. తప్పించుకునే ప్రయత్నంలో ఇంట్లో ఉన్న పదునైన ఆయుధాలతో వారిపై దాడికి యత్నించినట్లు సమాచారం.అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే చుట్టుపక్కల వారిని పిలవగా స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దొంగను పట్టుకుని దేహశుద్ధి చేసిన అనంతరం, నాలుగో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ప్రాథమిక విచారణలో పట్టుబడిన దొంగ కడప జిల్లా వాసిగా పోలీసులు గుర్తించారు. అతనిపై గతంలో మరే ఇతర దొంగతనాల కేసులు ఉన్నాయా? అనంతపురం నగరంలో లేదా ఇతర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డాడా? అనే కోణంలో నాలుగో పట్టణ పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.ఈ ఘటనతో కొవ్వూరు నగర్ వాసులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇళ్ల తలుపులు, వాకిళ్లు జాగ్రత్తగా మూసి ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పరీక్షల సమయాన్ని వృథా చేయొద్దు

- ఇష్టపడి చదివితే మంచి ఉత్తీర్ణత సాధ్యం
- బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులకు.. పబ్లిక్ పరీక్షల సమయం దగ్గర పడుతుంది... ఈ సమయం చాలా కీలకమైంది అని... విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా... ఇష్టపడి చదివి.. మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి సూచించారు. శనివారం నగరంలోని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో అనంతపురం డివిజన్ పరిధిలోని బీసీ సంక్షేమ వసతి గృహాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఏ బీసీ డబ్ల్యూ సుభాషిని అధ్యక్షతన ప్రేరణ, శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిడి కుష్బూ కొఠారితో పాటు, పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, లెక్చరర్లు, మోటివేటర్లు హాజరై విద్యార్థులకు... పరీక్షల పలు సలహాలు సూచనలు అందించారు. డిడి కుష్బూ కొఠారి మాట్లాడుతూ బీసీ వసతి గృహాలలో అత్యధికంగా గ్రామీణ పేద విద్యార్థులే.. ఉంటూ విద్యను కొనసాగిస్తున్నారని, విద్యార్థులందరూ తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, బాగా చదువుకొని.. పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించి... తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, హాస్టల్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, లెక్చరర్లు, మోటివేటర్స్ ఇమాన్యుయల్, రమణ, ఉమాదేవి, ఎల్ ఎస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు అంటే.. భయం వీడాలని, ఒత్తిడికి గురవద్దని, విద్యార్థులు .. ప్రశాంతంగా.. బట్టీ లేకుండా.. సబ్జెక్టును అర్థం చేసుకొని.. చదవాలని.. అప్పుడే మంచి మార్కులు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్స్ వార్డెన్లు మారుతి ప్రసాద్, నారాయణ నాయక్, గోవింద్ రెడ్డి, సతీష్ , మాధవి, షహనాజ్, నారాయణమ్మ, బీసీ హాస్టల్స్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కాల్ మనీ ఆగడాలు

**అసలు 2,40,000..వడ్డీ,7లక్షలు,,,,
వారానికి,30 రూపాయలు వడ్డీ,
బాధిత కుటుంబం ఆత్మహత్యే,శరణ్యం
అంటూ రెండో పట్టణ సీఐవద్ద ఆవేదన!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.**
కాల్‌మనీ ఆగడాలపై రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ ఫైర్.. అధిక వడ్డీలకు చెక్!! అనంతపురం నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కాల్‌మనీ, అధిక వడ్డీ వేధింపులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. రహమత్ నగర్‌కు చెందిన ఓ మహిళ వ్యాపార అవసరాల కోసం రెండు లక్షల 40 వేల రూపాయలు అప్పు తీసుకుని, కాల్‌మనీ దందాదారుల ఆగడాలకు గురైన ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధిత మహిళ ఒక మహిళ వద్ద నుంచి రూ.2,40,000 అప్పు తీసుకోగా, వారానికి రూ.30 వడ్డీగా నిర్ణయించారు. ఈ క్రమంలో వారానికి సుమారు రూ.60 వేల వరకు వడ్డీ చెల్లిస్తూ, ఇప్పటివరకు వడ్డీ మాత్రమే ఏకంగా రూ.7 లక్షలకు పైగా కట్టినట్లు బాధితురాలు వాపోయింది. వ్యాపారాలు సరిగా సాగక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన ఆమె, ఆత్మహత్య శరణ్యం అన్న స్థితిలో రెండో పట్టణ సీఐ శ్రీకాంత్‌ను ఆశ్రయించింది.
బాధితురాలి వేదనను ఓర్పుగా విన్న సీఐ శ్రీకాంత్ వెంటనే స్పందించారు. అప్పు ఇచ్చిన వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, అధిక వడ్డీల పేరుతో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికే అసలు అప్పు, వడ్డీ కంటే ఎక్కువ మొత్తమే చెల్లించారని స్పష్టం చేస్తూ, ఇకపై బాధిత మహిళను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే నేరుగా జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కాల్‌మనీ, అధిక వడ్డీ దందాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ఇలాంటి వేధింపులకు గురయ్యే వారు భయపడకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సీఐ శ్రీకాంత్ స్పష్టం చేశారు. అధిక వడ్డీల నెపంతో ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసుల తక్షణ స్పందనతో బాధిత కుటుంబం ఊరట చెందగా, బాధితులకు భరోసా కల్పించినందుకు స్థానికులు, బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు ఉచిత
# కంటి అద్దాల పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ ప్రియాంక, ఇన్చార్జి హెచ్ఎం చరిత ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్ సునీల్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పాల్గొనగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నవంబర్ నెలలో కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు దాదాపు 700మందికి పరీక్షలు జరిపితే అందులో 75మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉండడంతో ఆ విద్యార్థులకు ఉచితంగా శనివారం పాఠశాలలో ముఖ్య అతిథుల చేత అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. పోషకాలు ఉన్నా ఆహారం, సెల్ ఫోన్ వాడకం, లైటింగ్ ఎక్కువ గా ఉన్నా చోట చదవడం. అద్దాలు వాడేటప్పుడు కొంచెం ఇబ్బందిగా ఉంటుందని, తలనొప్పి, ఎగుడు దుగుడుగా కనపడడం వంటివి, కంటి అద్దాలను కొంచెం సేపు పెట్టుకొనీ, తర్వాత కొంచెంసేపు పక్కన పెట్టి మళ్ళీ అద్దాలను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పద్మావతి, సరోజమ్మ, అధ్యాపకులు వనిత, పిఇటీ గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

## మా ఇంటి స్థలాలు
# మాకు ఇవ్వండి సార్

**ఇల్లు నిర్మించుకుంటాం... లబ్ధిదారుల ఆవేదన**



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని గతంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను రద్దు పరచినట్లు అధికారులు తెలిపారు. పట్టాలు పొందిన లబ్ధిదారులు స్థలాలు మాకే కేటాయించాలని ఇల్లు నిర్మించుకుంటామని తహసిల్దార్ బ్రహ్మయ్య దగ్గర మొరపెట్టుకున్నారు. సర్వే నెంబరు 40.41లో దాదాపు 13 సంవత్సరాల క్రితం లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణం కోసం స్థలాన్ని మంజూరు చేసి పట్టాలు పంపిణీ చేశారు. కానీ లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేందుకు నేటి వరకు రోడ్లు గాని కరెంట్ గాని నీరు గాని ఏవి మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన ఇల్లు నిర్మాణం చేపట్ట లేకపోయామని లబ్ధిదారులు తెలిపారు. శనివారం సర్వే నెంబర్ 40.41లో తహసిల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది సర్వే నిర్వహించారు. ఈ సర్వే నంబర్లు ఎవరు నిర్మాణాలు చేపట్టారు ఎవరు అర్హులుగా ఉన్నారు అనే దానిపై నివేదిక తయారు చేసి ప్లాట్లు స్థలాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ప్లాట్లు ఇచ్చారు కానీ ప్లాట్లు ఎక్కడున్నాయో సరిగా చూపియడం లేదని ముళ్ళ కంప చెట్లు ఉండడం వలన మరియు పోవడానికి రహదారులు సరిగా లేకపోవడం వలన నీటి సౌకర్యం లేనందున విద్యుత్ సౌకర్యం లేనందున గృహ నిర్మాణాలు మంజూరు కాకపోవడం వలన ఇలా అనేక కారణాల వలన మేము నిర్మాణాలు లేకపోయామని అన్నారు. మా పట్టా స్థలాలు మాకు ఇచ్చి ఇల్లు మంజూరు చేయాలని తహసిల్దార్ ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య, డిప్యూటీ తహసిల్దార్ విశ్వనాథ్, వీఆర్వో పవన్ కుమార్, రుద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈ పంట నమోదు
# ఇక రైతు చేతుల్లోనే!

**రైతులు స్వయంగా తమ పంటలను నమోదు చేసుకునే వెసలుబాటు అందుబాటులోకి రైతు మొబైల్ యాప్ సాంకేతిక సేవలు**




ఉరవకొండ, మేజర్ న్యూస్ : వ్యవసాయ శాఖ నూతనంగా ప్రారంభించిన రైతు మొబైల్ యాప్ నందు మీ పంటలను మీరే స్వయంగా నమోదు చేసుకోవచ్చని ఏడిఏ ఎస్ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఏడిఏ ఎస్ సత్యనారాయణ రైతు మొబైల్ యాప్ వివరాలను వెల్లడించారు. ఏపీ ఏఐఎంఎస్ 2.0ను డౌన్లోడ్ చేసుకుని తద్వారా ఆధార్ నెంబర్లు ఎంట్రీ చేసిన తర్వాత వచ్చే ఓటిపి ద్వారా ఫార్మర్ యాప్ ను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఫార్మర్ యాప్ డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా మార్కెటింగ్ సమాచారం, చీడపీడల సమాచారం. వాతావరణం, ఈ పంట, పంటల సాగు వివరాలు, భూమి వివరాలు, ప్రభుత్వం అందించే వ్యవసాయ సేవల తదితర సమాచారాన్ని రైతు ముంగిటనే తెలుసుకోవచ్చని చెప్పారు. పంట నమోదులో పారదర్శకత పెంచేందుకు రైతులు స్వయంగా పాల్గొనేలా ప్రభుత్వం నూతన వెసలు బాటు కల్పించిందని గుర్తు చేశారు. స్వయంగా నమోదు చేసుకున్న పంట వివరాలను రైతు సేవ కేంద్రం సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ధ్రువీకరిస్తారని చెప్పారు. ఒకవేళ వివరాలు తప్పుగా ఉంటే గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందన్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతు ఫార్మర్ యాప్ డౌన్లోడ్ చేసుకుని సాంకేతిక సేవలు పొందాలని ఏడిఏ ఎస్ సత్యనారాయణ డివిజన్ స్థాయి రైతులకు పిలుపునిచ్చారు.

## మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు
## ఎమ్మెల్యేను ఆహ్వానించిన కొత్తగిరి వాసులు...



రామగిరి మేజర్ న్యూస్: మండలంలోని నసనకోట పంచాయతీ కొత్తగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన మారెమ్మ తల్లి నూతన శిలా విగ్రహాలను ప్రతిష్టించనున్నట్లు కొత్త గిరి వాసులు పేర్కొన్నారు. శని వారం రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ను కొత్త గిరి వాసులు మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానించారు. విగ్రహ ప్రతిష్ట కరపత్రాలను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు అందజేశారు. విగ్రహ ప్రతిష్ట ఈనెల 13వ తేదీన జరుగుతుందనివారు తెలిపారు.

## తహసీల్దార్‌ను కలసిన కూటమి నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గోరంట్ల మండల తహసిల్దార్ మధుసూదన్ నాయక్ ను కూటమి నాయకులు మర్యాదపూర్వక కలవడం జరిగింది. చెన్నేకొత్తపల్లి నుండి గోరంట్ల బదిలీపై రాగ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో సాదర స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువాతో సన్మానిచ్చారు. ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుండి ప్రజలు మన్ననలు పొందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగే నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, మహమ్మద్, వేణు గోపాల్, మార్కెట్ యార్డ్ వైస్ చెర్మన్ తిరుపాల్, రవినాయక్, శ్రీనివాసులు, గంగాధర్, సీనియర్ నాయకులు, గోరంట్ల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 కుటుంబాలు బిజెపిలో చేరిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పంచాయతీ గుమ్మయ్యగారిపల్లికు చెందిన 15కుటుం బాలు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ సమక్షంలో శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గుమ్మాయ్యగారిపల్లికి చెందిన సాయినాథ్ రెడ్డి (సి రెడ్డి) ఆధ్వర్యంలో సారధ్యంలో 15 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ చేరారు. జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ వారందరినీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిపై ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరడము చాలా సంతోషంగా ఉందన్నారు. సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో మేము పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవకు మేము ఆయనకు మద్దతుగా ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు కొండం రాజు, జిల్లా కోశాధికారి సురేంద్ర, పుట్టపర్తి పట్టణ అధ్యక్షులు కళ్యాణ్, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ మేదర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం..

**- ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల బరిలో డా. అంకిరెడ్డి మారుతి శ్రీనివాస్**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** డాక్టర్ల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం అని తాడిపత్రి పట్టణానికి చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అంకిరెడ్డి మారుతి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల బరిలో డాక్టర్ అంకిరెడ్డి మారుతి శ్రీనివాస్ పోటీ పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ..
2006 సం" రాష్ట్ర విభజన తర్వాత ఇదే తొలిసారిగా జరుగుతున్న ఈ ఎలక్షన్లలో మొత్తం 56,180 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 84 మంది పోటీలో ఉన్నారు. ఈనెల ఫిబ్రవరి 9న ఆన్లైన్ ప్రక్రియలో జరిగే ఎన్నికల్లో 13 మందిని ఎన్నుకోబోతున్నారు. ఈ కౌన్సిల్ యొక్క ముఖ్య ఉద్దేశం క్వాలిఫైడ్ డాక్టర్లు మాత్రమే ప్రజలకు వైద్యం చేయాలి, అర్హత లేని ఆర్ఎంపీలు వైద్య రంగానికి ముఖ్యంగా పేషెంట్లకు ఇబ్బందికరంగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో వైద్యుల పైన దాడులు పెరిగిపోయాయి. వీటిని అరికట్టేందుకు ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు కృషి చేయాల్సి ఉంటుందని తెలిపారు. క్వాలిఫైడ్ డాక్టర్లు వారికి క్లినిక్ ఆసుపత్రి కి సంబంధించిన అన్ని రకాల అనుమతులను పొందుటకు సులభతరం చేయనున్నారు. అనేక వైద్యులకు సంబంధిత సమస్యలు,ఇతర సౌకర్యాలకు కౌన్సిల్ సభ్యులు నిరంతరం వైద్యులకు అందుబాటులో ఉండి వారికి సహకరిస్తారని తెలియజేశారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు నెరవేరిన కల 100% గ్రాస్ శాలరీ

**కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఏ పి పి ఎమ్ సేవా, ఏపి కో సేవా కాంట్రాక్ట్ ఉద్యోగులు . వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.**

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వర్తిస్తున్నటువంటి 1560 మంది కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లకు100% గ్రాస్ శాలరీ అమలు చేయడం జరిగింది. శనివారం స్థానిక డిఎం హెచ్ ఓ కార్యాలయం ఆవరణంలో ఏపి పిఎమ్ సేవా, ఏ పి కో సేవా ఆధ్వర్యంలో కాంట్రాక్టు, రెగ్యులర్ అయిన ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏపి పి ఎమ్ సేవా,ఏపి కో సేవా రాష్ట్ర అధ్యక్షులు లంకా మనికాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2023 సెప్టెంబర్ లో ఆరోగ్య శాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు 100% గ్రాస్ శాలరీ జారీ చేస్తూ జీవో నెంబర్ 167 ఇవ్వడం జరిగింది. అయితే అప్పట్లో అమలుకు నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం అప్పుడు అమలుకు నోచుకోని నూరు శాతం గ్రాస్ శాలరీని అమలు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అమలుకు నోచుకోని 100% గ్రాస్ శాలరీ ని 2023 సెప్టెంబర్ నుండి అమలు చేస్తున్నట్లు జనవరి 2026న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ ఉత్తర్వులతో వైద్య ఆరోగ్య శాఖలోని హెల్త్ అసిస్టెంట్లు, ఫారం సిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, పలువురు ఏఎన్ఎంలు లబ్ధి పొందనున్నారు. కాంట్రాక్ట్ లో విధులు నిర్వహించే మరి కొంతమంది ఉద్యోగులను ఉమ్మడి హైకోర్టు తీర్పు మేరకు తొలగించడం జరిగింది. అనంతరం వారు హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లడంతో వారికి అనుకూలంగా కూటమి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేయడంతో దీనితో సుప్రీంకోర్టు తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించడంతో ప్రభుత్వం విధుల్లో కి తీసుకోవడం జరిగింది. అయితే ఉమ్మడి హైకోర్టు తీర్పు మేరకు మరి కొంతమంది విధుల నుండి తొలగించబడి విధుల్లో కొనసాగలేదు ,వారిని విధుల్లోకి తీసుకోవాలని వైద్య శాఖ మంత్రి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీరం రమేష్ కరుణాకర్ రెడ్డి, మస్తాన్వలి వాసుదేవ రెడ్డి,చెన్నకేశవరెడ్డి, అన్సర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.





## బట్రేపల్లి లో ఉపాధి కూలీలతో కలిసి సిపిఐ నాయకులు నిరసన

**తలుపుల, మేజర్ న్యూస్:** మండలంలోని బట్రేపల్లి గ్రామంలో శనివారం గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాలు పైన కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమాన్నివ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జిగిలి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ మాట్లాడుతూ 2005 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు హక్కుగా తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని, ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం పేరు మారుస్తూ, చట్టాలను నీరుగా రుస్తూ నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఉపాధి పథకాన్ని బలహీన పరచడం ద్వారా గ్రామీణ పేదలను వలస బాటపట్టేలా చేస్తున్న విధానాలకు శ్రీకారం చుట్టిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసా గించాలని,ఉపాధి కూలీలకు సంవత్స రానికి 200 రోజులు పని కల్పించాలి,రోజువారీ కూలీ రూ.800కు పెంచాలి,పని ప్రదే శాల్లో మెడికల్ కిట్‌లు, తాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 9వ తేదీ (సోమవారం) కదిరి ఏపీఓ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు, ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా అచ్చామియా సాబ్ ఉరుసు మహోత్సవం

**ఓడిచెరువు, మేజర్ న్యూస్ :** మండలం లోని చింతమానుపల్లి పంచాయతీ అచ్చామియాపల్లిలో అచ్చామియా సాబ్ 434వ ఉరుసు మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సయ్యద్ అబుల్ హసన్ చిస్తీ అచ్చా మియాసాబ్ తెలిపారు. ఈనెల 8న గంధం మహోత్సవం కార్యక్రమం సందర్భంగా కొండకమర్ల కు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు జౌళి అల్లా బకాష్ నివాసం వద్ద నుంచి దర్గాకు ఒంటె, గుర్రం పై గంధాన్ని ప్రత్యేక వాయిద్యాలు నడుమ తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. అదే రోజున దర్గా లో ఇండ్లూరి మహేష్ నాయుడు సౌజన్యంతో ఆర్కెస్ట్రా ఉంటుందని తెలిపారు. 9 న ఉరుసు, ఖవ్వాలి కార్యక్రమాలు ఉంటాయన్నారు. హిందూ ముస్లింలు ఐక్యతగా జరుపుకునే ఉరుసు మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.





## పెండింగ్ ఫీజు రియం బర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు వినతి

**కదిరి, మేజర్ న్యూస్:** ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు సంబంధించిన పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రెటరీ శివశంకర్ కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటానని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు ప్రైవేటు డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లా కార్యదర్శి శివ శంకర్ మాట్లాడుతూ గత,ప్రస్తుత ప్రభు త్వాలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కళాశాలలో పనిచేసే సిబ్బంది వారి కుటుంబాలు కూడా సంస్థల పై ఆధారపడి ఉంటాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు సంవత్సరాలకు సంబంధించిన కేవలం ఒకటిన్నర క్వార్టర్స్ ఫీజు రీయింబర్స్మెంట్ మాత్రమే విడుదల చేశారని, ఇంకా ఆరున్నర క్వార్టర్స్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని, దీంతో కళాశాలలను నడపలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం మూడు క్వార్టర్లు పెండింగ్ పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తక్షణ మే కూటమి ప్రభుత్వం స్పందించి బకాయిలను విడుదల చేయాలన్నారు. బకాయిలు విడుదల చేయని పక్షంలో ఇలాంటి పరిస్థితి కొనసాగితే అధ్యాపకుల జీతాల చెల్లింపులు, విద్యా నాణ్యత పరిరక్షణ, కళాశాల నిర్వహణ వంటి అంశాలు తీవ్ర ప్రభావితం అయ్యే ప్రమాదం పొంచి ఉండే అవకాశం లేకపోలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రైవేటు డిగ్రీ కళాశాలల దుస్థితిని ఆలోచించి తక్షణమే బకాయిలను విడుదల చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో పలు ప్రైవేటు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న వేలంపాట

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయం వద్ద టెంకాయలు, పూజా సామాగ్రి, పూల హారాలు, ఇతర వాటి విక్రయాల కోసం ఈనెల 13న ఆలయం వద్ద వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణఅధికారి నరసింహా రాజు తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు రూ.50వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. వేలంపాటలో హెచ్చు పాట దారుడికి ఆలయం వద్ద పై విక్రయాలకు సంవత్సరం పాటు (మార్చి ఒకటి నుంచి, 2027 ఫిబ్రవరి 28 వరకు వసూలు చేసుకోవచ్చని) తెలిపారు. వేలంపాటలో పాడిన మొత్తం అమౌంటులో 1/2 మొత్తం చెల్లించాల్సి ఉంటుంది పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఆలయం వద్దనున్న ఈవో కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్' బిల్లును వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిరసన

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** విద్యారంగంలో సంస్కరణల పేరిట కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ 2025 బిల్లును వ్యతిరేకిస్తూ శనివారం పట్టణంలోని వేమారెడ్డి కూడలి నందు ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ ఈ బిల్లు ఉన్నత విద్యపై కేంద్రం నియంత్రణకు దారితీస్తుందని, వికసిత్ భారత్ వినియమన్ పరిషత్ (నియంత్రణ), వికసిత్ భారత్ శిక్షా గుణవత్ పరిషత్ (అక్రిడిటేషన్), వికసిత్ భారత్ శిక్షా మానక్ పరిషత్ (ప్రమాణాలు) లౌకిక వ్యవస్థకు భిన్నంగా కార్పొరేట్లకు అనుగుణంగా ఉన్నాయన్నారు. ఇప్పటికే యూనివర్సిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లపై భాషా,ప్రాంత,కులం పేరుతో దాడులు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రైవేటు వర్సిటీలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వాలు వికసిత్ భారత్ శిక్ష అధిష్టానం అంటూ కార్పొరేట్ విద్యా సంస్థల బిల్లు తేవడంతో ఉన్నత విద్యకు చేటన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, సూరి, కుళాయి, విగ్నేష్, సింహాచలం, మెహర్ బాబు, వేణు, మస్తాన్, ఆఫ్నాన్, సుధీర్ ,విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## విద్యాంజలి పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్ బాబు మాట్లాడుతూ విద్యాంజలి పాఠశాల స్వచ్ఛంద సేవా కార్యక్రమం ఈ -పోర్టల్ లో పాఠశాలల అభివృద్ధి లో సమాజ భాగస్వామ్యాన్ని కల్పిస్తుందని తెలిపారు. విద్యాంజలి పోర్టల్ నందు ప్రతి ప్రభుత్వ పాఠశాల తప్పనిసరిగా రిజిస్ట్రీ లాగిన్ కావాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు జరిగింది. ఈ పోర్టల్ లో పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు, డిజిటల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ స్పోర్ట్స్ మెటీరియల్ సైన్స్ లాబ్ మెటీరియల్, పాఠశాలకు అవసరమైన స్టేషనరీ, ఇతర రిపేర్లో ఏవైనా ఉంటే వాటి అన్నిటిని కూడా ఆ పోర్టర్ లో నమోదు చేయాలని సూచించారు. తద్వారా పాఠశాలకు సహాయం చేయాలనుకునే వాలంటీర్లు అనగా భారతీయ పౌరులు ప్రవాస భారతీయులు కంపెనీలు, దాతలు పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలలకు సహాయం చేసే అవకాశం ఉందని తెలియజేశారు. అదే విధంగా కాంప్లెక్స్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యాంజలి హోటల్లో పాఠశాలకు అవసరమైన సదుపాయాలు, సేవలు నమోదు చేయవలసిందిగా తెలియజేశారు. తర్వాత రిసోర్స్ పర్సన్స్ శశి కుమార్ రెడ్డి నరసింహులు ప్రధాన ఉపాధ్యాయులకు విద్యాంజలి ఫోటో ఏ విధంగా రిజిస్టర్ కావాలి, లాగిన్ కావాలి, పాఠశాలకు అవసరమైన సేవలను మౌలిక సదుపాయాలు ఏ విధంగా నమోదుచేయాలో తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం ఐ ఎస్.రఫీ, సిఆర్ఎంటిలు లు మదర్ అలీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమం



**మడకశిర, మేజర్ న్యూస్:** మడకశిర యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాల వద్ద శనివారం యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహప్ప ప్రధాన కార్యదర్శులు మాలింగప్ప, జోగప్ప ఆధ్వర్యంలో పి ఆర్ సి కమిటీ నియామకం, ఐఆర్ 29% కోసం ఇతర ఆర్థిక డిమాండ్లపై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుకు యుటిఎఫ్ పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమాన్ని యుటిఎఫ్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కే భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ, 12వ పి.ఆర్.సి కమిటీ చైర్మన్ ను వెంటనే నియమించాలని, ఒకవేళ 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియామకం ఆలస్యం అయితే వెంటనే 29% మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు.వచ్చే బడ్జెట్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వం మారితే మా కష్టాలు తొలగుతాయని ఆశించినప్పటికీ గత 2 సం॥లుగా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం అడపాదడపా కొన్ని బకాయిలు చెల్లించడం తప్ప పూర్తిస్థాయి లో సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. దీపావళి కానుక ఒక డిఏతో సరిపెట్టారన్నారు. సంక్రాంతి కానుకగా 1100 కోట్లు డిఏ బకాయిలు చెల్లింపుకు కేటాయించినా, 50% మందికి కూడా బకాయిలు జమకాలేదన్నారు.

అన్నిటికీ మించి ఉద్యోగులకు 12వ పిఆర్సి 01.07.2023 నుండి అమలు కావలసి ఉంది. గత ప్రభుత్వం 12వ పిఆర్సి కమీషనరు నియమించినా, ప్రభుత్వం మారడంతో ఆయన తన పదవికి రాజీనామా చేసారని,ఆయన రాజీనామా చేసి 18 నెలలు గడచినా ఇంకా కొత్త కమీషనర్ ను ప్రభుత్వం నియమించలేదన్నారు. ఇప్పటికే 30 నెలలపాటు రావలసిన పిఆర్సి ప్రయోజనాలు కోల్పోతున్నామన్నారు. సకాలంలో డిఏలు ఇవ్వకుండా వాయిదా వేస్తున్నారన్నారు. రిటైరు అయినవారికి 18 నెలల కాలంగా గ్రాట్యుటీ, లీవు ఎన్ క్యాష్మెంట్ చెల్లించడం లేదన్నారు.. వీటిన్నిటి నేపథ్యంలో ఉ ద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో అసంతృప్తి రోజు రోజుకూ పెరుగుతున్నదన్నారు. పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలని,29% ఐ.ఆర్. వెంటనే ప్రకటించి, పెండింగ్ డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. సిపిఎస్ ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు.మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేసి ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు ప్రభుత్వం రూట్ మ్యాప్ ప్రకటించాలన్నారు. హెల్త్ కార్డుల, మెడికల్ బిల్లుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయాలు తీసుకొనకపోతె ఫిబ్రవరి 17వ తేదీన వేలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో "ఛలో విజయవాడ" కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సునీత, గిరిజమ్మ , విజయకుమార్, రామదాస్, యూటీఎఫ్ నాయకులు పి. ఓబన్న ,బి ఈశ్వరప్ప, ఈ. నరసింహమూర్తి, వి. హనుమంతరాయ, వెంకటరమణ నాయక్,ఈ. ఈరన్న, ఆదిశేషు, సుల్తాన్, హనుమంతప్ప, రమేష్, ఎన్వీ వెంకట్రాముడు, ఓబులకృష్ణ, నాగరాజు, నారాయణప్ప, శివప్ప, శ్రీనివాసులు, అల్లా ప్రకాష్, నరసింహులు, ఎం.కే. సత్యనారాయణ రావు, సుదర్శన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారికి ప్రత్యేక పూజలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పాలపాటి దిన్ని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం యందు శనివారం ఉదయం నుండి స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూప,దీప నైవేద్యం సమర్పించి భక్తాదులకు స్వామి వారి దర్శనబాగ్యం కల్పించారు. స్వామివారి క్షణానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

రాజ్యాధికార సాధనే లక్ష్యంగా

# 22న గుంటూరులో బీసీ సింహ గర్జన

## ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా బహుజనులు తరలివచ్చి జయప్రదం చేయాలి

## గోడపత్రికల ఆవిష్కరణలో బీసీవై పార్టీ రాష్ట్ర నాయకుల పిలుపు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బహుజనుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా.. బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 22న గుంటూరు హైవేలో నాగార్జున యూనివర్సిటీ ఎదుట పూలే అంబేద్కర్ కర్పూరీ ప్రాంగణంలో నిర్వహించనున్న బిసి సింహగర్జన సభకు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు తరలివచ్చి జయప్రదం చేయాలని బీసీవై పార్టీ పిఎసి కమిటీ సభ్యులు పాల రమేష్ యాదవ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జిట్టా రామ్మోహన్ యాదవ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ సురేష్ యాదవ్ లు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ సింహ గర్జన పోస్టర్లను బీసీవై పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాల రమేష్ యాదవ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు జిట్టా రామ్మోహన్, బెస్త పవన్ కుమార్, వరప్రసాద్, రాష్ట్ర విద్యార్థి కమిటీ సురేష్ యాదవ్, సోషల్ మీడియా కమిటీ యశ్వంత్ నియోజకవర్గ కన్వీనర్ డాకా రాజు , మంజునాథ్ రెడ్డి, ఎస్సీ జన సంఘం అధ్యక్షులు దాసుగానిపల్లి కుల్లాయప్ప, బీసీ సంఘం సగర పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రస్తుత రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపయోగించుకుంటూ రాజకీయంగా అనుగతొక్కుతున్నారని, పదవులలో అగ్రవర్ణాలకు మాత్రమే కేటాయించి, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని తెలియజేశారు. బీసీలకు రాజధాని లో 1000 ఎకరాల భూమిని కేటాయించాలని, బీసీల కుల గణన సమగ్రంగా చేపట్టాలని, బీసీ రక్షణ చట్టం అమలు పరచాలని, బీసీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని, విద్యా, ఉద్యోగాలు ,స్థానిక సంస్థలు,చట్ట సభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సింహ గర్జనకు బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ కలిసి విజయవంతం చేయాలని వారు కోరారు.

# బీసీ సింహ గర్జన సభను జయప్రదం చేయండి..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఈనెల 22న జరిగే బీసీ సింహ గర్జన మహాసభన విజయవంతం చేయాలని రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ విజయవాడ -గుంటూరు హైవే పక్కన నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా కల పూలే -



అంబేద్కర్- కర్పూరి ప్రాంగణంలో మహాసభ జరుగుతుందని, శ్రీ సత్యసాయి జిల్లా నుంచి బిసి బహుజన సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన, సామాజిక న్యాయం, ఐక్యత కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలో జిల్లాకు చెందిన ప్రజలు, యువత, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పిఎస్సి కమిటీ సభ్యులు రమేష్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ చనగంటి సాంబమూర్తి, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుమ్మర గిరిబాబు, కటారి చంద్రశేఖర్ యాదవ్, రమేష్, కణంపల్లి లక్ష్మయ్య యాదవ్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈటీవీ 50 వసంతాల వేడుకకు ఎమ్మెల్యే అమిలినేనిని ఆహ్వానించిన ఈటీవీ బృందం

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజలకు అత్యంత చేరువై, అనేకమైన కుటుంబ కథా సీరియల్స్, మహిళలకు ప్రత్యేకమైన కార్యక్రమాలతో అల్లరిస్తున్న మన తెలుగు ఛానల్ ఈటీవీ 50 వసంతాల వేడుక ఆదివారం సాయంత్రం అనంతపురం జేఎన్ టీయూ యూనివర్సిటీలో జరగబోయే కార్యక్రమానికి హాజరు కావాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని ఆహ్వానించిన ఈటీవీ బృంద సభ్యులు.అందుకు సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా ఈ కార్యక్రమానికి హాజరవుతానని చెబుతూ ఎమ్మెల్యే ఈటీవీ బృందం కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ పోస్టర్లు ఆవిష్కరణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 13, 14 ,15 తేదీలలో గుత్తి మండలం సేవగడ్ లో నిర్వహించనున్న బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాల గోడపత్రికల ను ఆర్డిటి సంస్థ డైరెక్టర్ మంచు ఫెర్రర్ శనివారం తన కార్యాలయంలో గిరిజన ప్రజా సంక్షేమ సంఘం(జి పిఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్ అధ్యక్షతన గిరిజన సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ నాయక్, అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. శివ కుమార్ నాయక్ (జి.పి.ఎస్.ఎస్.)గౌరవ అధ్యక్షులు వి. గోవింద నాయక్, డి.రామా నాయక్ డి. నారాయణ స్వామి నాయక్ లు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు దేశవ్యాప్తంగా ఉన్న బంజారా సోదర సోదరీమణులు పాల్గొని బంజారాల ఐక్యతను చూపాలని, సేవలాల్ మహారాజ్ ఆశయ, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి బంజారా బిడ్డలు సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని, హక్కులు సాధించుకునే విధంగా ప్రతి ఒక్కరూ సంఘటితమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని గిరిజన నాయకులు మాట్లాడారు. ఈ ఉత్సవాలకు బంజారా ముద్దుబిడ్డలు, గిరిజన నాయకులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, మహిళలు,రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు వచ్చి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రసాద్ నాయక్,శ్రీనివాస్ నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం



హాజరైన సమన్వయకర్త ఈరలక్కప్ప. నాయకులు.

**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని మేళావాయి గ్రామంలో శనివారం రచ్చబండ, గ్రామ కమిటీ నిర్మాణ కార్యక్రమాన్ని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి అధ్యక్షతన నాయకులు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త యస్ ఎల్ ఈరలక్కప్ప హాజరయ్యారు.. ఈ సందర్భంగా సమన్వయ ఈరలక్కప్ప మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారానికి రాకముందు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన ధ్వజమెత్తారు. ప్రతిసారి టిడిపి అధికారంలోకి వచ్చింది అంటే మోసపూరితమైన హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా దొంగ దొంగ అన్నట్లు చంద్రబాబు చేసినా పనులకు తాను తానా తందానా అని చప్పట్లు కొట్టడానికి కొన్ని మీడియా సంస్థలు ఆయనకు ఉన్నాయన్నారు. గ్రామస్థాయిలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జగనన్న 2.౦,లో వై ఎస్ ఆర్ సీపీ కార్యకర్తలకు అత్యంత గౌరవం దక్కుతుందని,. గ్రామస్థాయిలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి, ప్రోత్సహిస్తామన్నారు. గ్రామస్థాయి కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రెడ్డి, రాష్ట్ర స్థాయి ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టిడి పల్లిరంగనాథ్, ఇంట్రడక్షన్ ఫార్మ్ తాలూకా అధ్యక్షులు బిఆర్ శివనంద, సర్పంచ్ రంగనాథ్, పంచాయతీ అధ్యక్షులు సిద్ధ గంగప్ప, ఎంపీటీసీ రామచంద్రప్ప, లక్ష్మీనారాయణ, హరి ప్రసాద్, జెక్కేపల్లి మైలారప్ప, భగవంతుప్ప, తిప్పేస్వామి,తిమ్మప్ప, రవిశంకర్ రెడ్డి, దర్శనాథ్ రెడ్డి, రంగదామ రెడ్డి, జగనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంను రద్దు చేయాలి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని దెబ్బతీసి రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని రైతాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం రెడ్డి పల్లి గ్రామంలో పాడి రైతులు,మొక్కజొన్న రైతులు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి హెచ్ రాయుడు, పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ కుళ్లాయప్ప, రైతుసంఘం మండల కార్యదర్శి రెడ్డి పల్లి శ్రీనివాస్ , అధ్యక్షులు వెంకట కొండ మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నదని విమర్శించారు. అగ్రిమెంట్ అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు,కూరగాయలు తదితర పంటలు, పాలు, పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుందని, మన మనదేశంలో మన వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3% శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుందని చెప్పారు. మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోల్చితే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా చౌక అని అన్నారు. చౌకగా ఉత్పత్తి ఆయన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో దేశంలోకి విచ్చలవిడిగా వస్తాయన్నారు. రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక దివాళా తీస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. 65% జనాభా ఆధారపడి ఉన్న మన వ్యవసాయ రంగం చతికిలబడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.




ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, రైతులు కే నారాయణస్వామి, మధు కొర్రపాడు, నారాయణస్వామి ,ఉప సర్పంచ్ జయరాం రెడ్డి, చిన్న ఆంజనేయులు, రమణ, వెంకటేష్, సుబ్బరాయుడు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చిన మాట నిలుపుకోవాలి

## వైఎస్ఆర్ సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముస్లింలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బాకే హాబీబుల్లా తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముస్లిం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి నాయకులు గాలి కొదిలేశారని మండిపడ్డారు. ముఖ్యంగా "?ప్రజాగళం" ఉమ్మడి మేనిఫెస్టోలో పండుగ కానుకలు ఇస్తామని ప్రకటించినప్పటికీ గత రంజాన్ పండుగకు ప్రభుత్వం ఎటువంటి పండుగ తోఫా ఇవ్వలేదన్నారు. ఈ నెలలో ప్రారంభమవుతున్న రంజాన్కు ఈసారై నా పండుగను తోఫా ఇచ్చి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్న హామీ అతీగతీ లేదను, ముస్లింలకు ఎటువంటి షరతులు లేకుండా ఇస్తామన్న 'పెళ్లి కానుక' పథకం అమలు కావడం లేదన్నారు. అందరితో పాటు ముస్లిం మహిళలకు నెలకు రూ. 1,500 ఆర్థిక సాయం, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వంటి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయనీ విమర్శించారు. నూర్ బాషా కార్పొరేషన్ కు రూ. 100 కోట్లు కేటాయిస్తామన్న హామీని ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు.ముఖ్యంగా లోకేష్ తన పాదయాత్రలో ఇచ్చిన 'ఇస్లామిక్ బ్యాంక్' హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. కేవలం ముస్లింలకే కాకుండా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు విద్యార్థులకు కూడా ఈ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

# శాస్త్రీయ పరిశోధన, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతపై అవగాహన సదస్సు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాలమేరకు ఐఐసీ విభాగం , కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో శనివారం శాస్త్రీయ పరిశోధన , అభివృద్ధి రంగంలో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఐ ట కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ , అసోసియేట్ ప్రొఫెసర్ . పి. చిత్రలింగప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా విశ్లేషణ, పరిశోధన వేగవంతం, ఖచ్చితమైన నిర్ణయాల సాధనలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. వైద్యం, వ్యవసాయం, ఇంజినీరింగ్ వంటి రంగాలలో కృత్రిమ మేధస్సు ఆధారిత పరిశోధనలు కొత్త ఆవిష్కరణలకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.



ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి .ప్రసాద్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల అధ్యయనం, ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు, పరిశ్రమలలో ఆటోమేషన్ వంటి రంగాలలో కూడా కృత్రిమ మేధస్సు మానవ జీవితాన్ని సులభతరం చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. పరిశోధన ఖర్చులను తగ్గించి, సమయం ఆదా చేయడంలో కృత్రిమ మేధస్సు ప్రభావవంతమైన సాధనంగా మారిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్, ఐఐసీ విభాగం కన్వీనర్ డా.యస్.రిజ్వానా బేగం, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు రాజేష్,గయాజ్ ఉద్దీన్,చంద్ర శేఖర్,సుదర్శన్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# బాల్య వివాహాల వల్ల అనార్ధాలు అధికం

**గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చేసుకోవటం వల్ల అనేకంగా అనర్థాలు ఎదురవుతాయని ఐసిడిఎస్ అధికారులు పేర్కొన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ ఆదేశాల మేరకు అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోనే రాజేంద్రప్రసాద్ హైస్కూల్లో ముక్తభారత్ వంద రోజుల క్యాంపియన్ అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలవివాహాలు చేసుకోవడం చట్టారీత్యా నేరమని ఆ విధంగా ఎక్కడైనా జరుగుతుంటే సమాచారం ఇవ్వాలని ఐసిడిఎస్ అధికారులు కోరారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉండడని దాంతో తల్లికి బిడ్డకు ప్రమాదమని హెచ్చరించారు. బాల్య వివాహాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి ఇంట్లో తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియజేయాలని ఆదేశించారు. బాల్య వివాహాల నిర్మూలనకై ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ సంస్థ అనిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో చేనేతల అభివృద్ధికి నిధులు కేటాయింపు పెంచాలి

## మంత్రి నారా లోకేష్ కు ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో చేనేతల సమస్యల పరిష్కారానికి, చేనేతలకు బడ్జెట్లో కేటాయింపులు పెంచి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కు ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు శనివారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. పోతుల లక్ష్మీ నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేతల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించి, ఉపాధి,ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.నేతన్న భరోసా పథకం అమలు చేయాలని కోరారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ చేనేత రంగానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు.తప్పకుండా చేనేత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.కూటమి ప్రభుత్వంకు నారా లోకేష్ కు నూలు పోగు రేషం మాలను వేసి పోతుల లక్ష్మి నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యాంజలిపై శిక్షణ కార్యక్రమం

**ఎన్ పి కుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం నందు విద్యాంజలి 2.0 ఒకరోజు శిక్షణలో భాగంగా శనివారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కు మండల విద్యాశాఖ అధికారులు బి.గోపాల్ నాయక్, డి.సుబ్బారెడ్డి ఇన్చార్జులు గా వ్యవహరించారు. రిసోర్స్ పర్సన్ గా జి.మోహన్ రెడ్డి, ఆర్. రామాంజనేయులు వ్యవహరించారు. పాఠశాలకు కావలసిన వివిధ రకాల మౌలిక వసతులు సమకూర్చుకోవడానికి, దాతలకు తెలియజేయడానికి ఈ విద్యాంజలి పోర్టల్ చాలా ఉపయోగకరమైన తెలియజేశారు. దీనిని అందరూ ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకో వలసినదిగా తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి.

## సిఐటియు సభ్యులు రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు యోగానంద పిలుపు.

**మడకశిర, మేజర్ న్యూస్:** ఈనెల 12వ తేదీన సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు సభ్యులు రామాంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు యోగానంద ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు కార్మిక వర్గాల యజమానులకు శనివారం సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని కార్మికులు ఎక్కడైతే పనిచేస్తారో ఫ్యాక్టరీలు మరియు బ్యాంకులకు , సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్. (సి ఐ టి యు). ఈ దేశవ్యాప్త సమ్మె కార్మిక వర్గాన్ని కట్టు బానిసల్లా మార్చే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు.



గవర్నమెంట్, కియా ఇతర పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను చెల్లించాలన్నారు. .ఈ.ఎస్.ఐ. పి.ఎఫ్. బోనస్ 8 గంటల పని విధానం అమలు చేయాలని, సూపర్వైజర్ వేధింపులు, కార్మికుల డిమాండ్లతో కూడిన లేబర్ కోడ్స్ చట్టాలను రద్దు చేయాలన్నారు. బ్రిటిష్ కాలం నుండి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 వేతనాలు చెల్లింపు చట్టం, 1935తో కనీస వేతనాలు చట్టం. వర్క్మ మెన్స్ కాంపెన్సేషన్ యాక్ట్, 1923 మరియు 1948 బోనస్ గ్రాట్యూటీ, వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరిస్థాయన్నారు.. సంఘం పెట్టుకొని హక్కు, సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నాయని, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలాగా మార్చి వేస్తాయన్నారు. వేతనాల కోసం బీరసరలాడే హక్కులను కార్మికులు కోల్పోతారనే ఉద్దేశంతో ఇదే నెల 12న గురువారం దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నామని, ఈ సమ్మెకు కార్మికులందరూ ఐక్యంగా కలిసి సమ్మెను జయప్రదం చేయాలని వారు కార్మికులకు సూచించారు.

## కామ్రేడ్ యస్ ఏ రవూఫ్ 12వ వర్ధంతి సభను విజయవంతం చేద్దాం

**గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో ఈనెల 12వ తారీఖున భారత విప్లవ ఉద్యమంలో పీడిత ప్రజల విముక్తికై పోరాడిన విప్లవ యోధుడు కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్ వర్ధంతి సభను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వి కే భవన్ లో ఉదయం 10:౩0 గంటలకు నిర్వహించడం జరుగుతోందని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ తెలిపారు. కామ్రేడ్ యస్ ఏ రవూఫ్ 2014, ఫిబ్రవరి 9వ తారీఖున మరణించడం జరిగినదనీ, ఆయన అడ్వకేట్ గా ఉంటూ కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితులై సిపిఐ లో చేరారనీ, తర్వాత 1964 సీపీఎంలో చేరి చంద్ర రాజేశ్వరరావు, సుందరయ్య కొండపల్లి సీతారామయ్య సత్యమూర్తి పుల్లారెడ్డి తో కలిసి పని చేయడం జరిగినదనీ పేర్కొన్నారు. తర్వాత 1967 నక్సలబరి పోరాటం తర్వాత భారత విప్లవ ఉద్యమంలో చారు మజుందార్ నాయకత్వంలో కలిసి పనిచేయడం జరిగినదనీ, చారుముజుందార్ రచించిన సెవెన్ డాక్యుమెంట్స్ ను కమ్యూనిస్టు రాజ్యాన్ని స్థాపించాలంటే కచ్చితంగా అమలుపరచాలని విస్తృతంగా ప్రచారం చేసినారని తెలియజేశారు. కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్ తన జీవితాన్ని అంతటినీ అవివాహితుడుగానే ఉంటూ విప్లవ ఉద్యమానికే ధార పోసిన గొప్ప విప్లవ మేధావి ఆయన 12వ వర్ధంతి సభకు విప్లవ అభిమానులు ప్రజలు కార్మికులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మామిడి రైతులను ఆదుకోవాలి

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో మామిడి తోటలు విస్తృతంగా ఉన్నాయని.. పంట దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉందని.. రైతులకు



నష్టపోకుండా ఆదుకునేలా.. చర్యలు తీసుకోవాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర్ శనివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. రైతులు నష్టపోకుండా, ధరలు పడిపోకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అధిక రసాయన మందుల వినియోగం వల్ల కలిగే నష్టాలపై హార్టికల్చర్ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ, అవసరమైనంత మాత్రమే సరైన మందులు వాడేలా మార్గదర్శనం చేయాలని తెలిపారు. పకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించేలా గ్రామాల్లో అవగాహన సభలు, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యాంజలి ఒకరోజు 2.0 శిక్షణ కార్యక్రమం

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన వసతులు నైపుణ్యలను ఈ పోర్టల్ ఉపయోగించి ఎలా నమోదు చేసుకోవాలి అలాగే వాలంటీర్ లు కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వ పాఠశాలలకు సహకరించుటకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విద్యాంజలి 2.0 గురించి ఆర్ వి మరియు ఎం వి విమలనాథ్, కార్తీక్ వీరు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ 1 ప్రసాద్ రెడ్డి పర్యవేక్షణ లో జరిగింది. స్థానిక ఉన్నత పాఠశాల హెచ్ఎం గోవిందప్ప హాజరు అయ్యి సలహాలు సూచనలు, ఇవ్వడం జరిగింది.



# స్థానికులకే మొదటి అవకాశం...

సాంస్కృతిక కార్యక్రమాలకు 12 వ తేదీ లోపు నమోదు చేసుకోండి..

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా లేపాక్షి లో ఏర్పాటు చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకు స్థానికులకే మొదటి అవకాశం కల్పిస్తామని ఆలయ చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు , సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేవారు ఈ నెల 12వ తేదీ లోపు స్థానిక పాత్రికేయుల బృందం వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మండలంలోని యువతతో సమావేశం నిర్వహించి ఎవరెవరు ఏ కార్యక్రమాలలో పాల్గొంటారని సమావేశం లో చర్చించడం జరిగింది , మహాశివరాత్రి పర్వదినాన్ని శివపార్వతుల బ్రహ్మరథోత్సవాన్ని అందరి



సహాయ సహకారాలతో విజయవంతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిద్దామని ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రథోత్సవం ఆలయ విద్యుత్ దీపాలు పూలలంకరణ సాంస్కృతిక కార్యక్రమాల వేదిక తీర్థప్రసాదాలు భక్తులకు సౌకర్యాలు శివపార్వతుల ఊరేగింపు తాగునీటి వసతి ఆలయ శుభ్రత తదితర సౌకర్యాలకు యువతను సేవా కమిటీగా యువత ముందుకు వచ్చినట్టు చైర్మన్ తెలిపారు. వీరు ప్రత్యేక డ్రెస్ కోడ్ లో ఉండి ఆయా కార్యక్రమాల్లో పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు వి.బి. భాస్కర్ రెడ్డి అధ్యక్షతన, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు రవీంద్రారెడ్డి, ప్రహ్లాద రెడ్డి ఆధ్వర్యం లో పీఆర్సీ, డీఏలు, సరెండర్ లీవులు, రూ .35 వేల కోట్ల బకాయిల గురించి శనివారం స్థానిక పట్టణంలోని



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ లకు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్, జిల్లా అధ్యక్షులు వి.బి. భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీదేవి వెంకటేశులు, హిందూపూర్ తాలూకా అధ్యక్షుడు జగదీష్, ట్రెజరర్ హర్షద్, వైస్ ప్రెసిడెంట్లు శ్రీరాములు, రియాజ్, సల్మాన్ తదితర తాలూకా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ని కలిసి రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ

**శింగనమల,మేజర్ న్యూస్ :** మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో బూత్ మేనేజ్ మెంట్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసినట్లు నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ బోర్డు సభ్యులు, వీక్ బూత్ ఇంచార్జ్‌ల శిక్షణ కార్యక్రమం చేపట్టారు. తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి స్పష్టమైన దిశా నిర్దేశం చేస్తూ, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని మంత్రి నారా లోకేష్ సూచించారు.



## ఆధ్యాత్మిక ప్రవచనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారుల నాట్యం

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక ప్రవచనాలకు చిరునామాగా నిలిచిన గరికపాటి నరసింహారావు కార్యక్రమంలో పట్టణంలోని కరణం చిక్కప్ప హై స్కూల్ గ్రౌండ్ నందు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల నాట్య ప్రదర్శన, ప్రవచన వేదికపై విడిపించిన ఆధ్యాత్మిక సందేశాలకు నాట్య రూపంలో జీవం పోసిన ఆ చిన్నారుల ప్రదర్శన సభ మొత్తాన్ని ముగ్ధులను చేసింది. శ్లోకాలు భక్తి గీతాలకు అనుగుణంగాఅడుగులు వేస్తూ హావ భావాలతో భావాన్ని పలికించే విధంగా చిన్నారులకు ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షం కురిపించాయి. వారి ముఖాల్లో కనిపించిన, కళ్ళల్లో మెరిసిన భక్తి ప్రతి అడుగులోనూ ఆధ్యాత్మిక స్పర్శ స్పష్టంగా కనిపించింది. ప్రవచనంలో భాగంగా ధర్మం సంస్కృతి భారతీయ సంప్రదాయాల గొప్పతనాన్ని వివరించిన గరికపాటి నరసింహారావు, సంస్కారం చిన్నతనంలోనే మొదలవుతుంది, ఇవే రేపటి తరానికి పునాది అని ప్రశంసించడం సభలో హర్షధ్వానాలు రేపింది. ఈ నాట్యం కేవలం వినోదంగా కాకుండా, ఆధ్యాత్మిక బోధనకు జీవంత రూపంగా నిలిచింది అని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల్లో ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా ధర్మ, సంస్కృతుల పట్ల ఆసక్తిని పెంపొందించేలా ఈ ప్రదర్శన నిలిచిందని నిర్వాహణ పేర్కొన్నారు.



## అపరిశుభ్రమైన నీటితో తీరుమారని ప్రధాన రహదారి

### ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

**కుందుర్పి మేజర్ న్యూస్ :** గ్రామాభివృద్ధి మాటలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని నిరూపించేలా కుందుర్పి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నిత్యం అపరిశుభ్రమైన నీటితో ప్రజలను ఇబ్బంది పెడుతుంది. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండే ఇళ్ల లో అవసరాలకు వాడుకొని రోడ్డుపై నీటిని వదులుతారు. దీనివల్ల రోడ్డు చుట్టుపక్కల దుకాణదారులు, రోడ్డుపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మురుగునీటిలో దోమలు విపరీతంగా పెరిగి డెంగు మలేరియా వైరల్ జరాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు వచ్చి చూసి వెళ్లడమే తప్ప శాశ్వత పరిష్కారం లేదు అని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రత్యేకంగా ఈ దారిలో పాఠశాల విద్యార్థులు, వృద్ధులు మహిళలు ప్రయాణం చేయాలంటే భయంతోనే అడుగులు వేయాల్సిన పరిస్థితి, ద్విచక్ర వాహనదారులు వెళ్లేటప్పుడు మురుగు నీరు ఎగిరి పడడం రోజువారి దృశ్యంగా మారింది. వర్షాకాలం మొదలైతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని, కనీసం తాత్కాలిక చర్యలైన చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రజా ఆరోగ్య సమస్య తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉందని స్థానికులు తెలియజేస్తున్నారు.



## ఎమ్మెల్యే కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**హిందూపురం మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా 9 వ వార్డు నివాసి కె.పి. కృష్ణమూర్తి కి రూ.35,000 , స్టోర్ డీలర్ రవి కుమార్ కు రూ.1,35,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, మాజీ మునిసిపల్ వైస్‌చైర్మన్ జె .పీ. కే.రాము, పట్టణ ప్రెసిడెంట్ వెంకటేష్, వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల నవీన్, దుర్గ నాని, సురేంద్ర బాబు చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని , ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయ సమాజం, అత్యుత్తమ అభివృద్ధి సాధ్యం అన్నారు. మనిషి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవించి, కష్టపడి జీవితాన్ని సాఫల్యం చేసుకోవచ్చని తెలిపారు. ఈ సహాయం మిమ్మల్ని స్వల్పకాలంలో పూర్తిగా ఆరోగ్యవంతులను చేసి, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జీవించేలా సహాయపడుతుందని ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు.



# సేవాలాల్ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ప్రకటించాలి...

## జయంతి ఉత్సవాలకు రూ.కోటి ఇవ్వాలి.. ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ చక్రి నాయక్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** సేవా గాడ్ లో ఫిబ్రవరి 13,14, 15 తేదీల్లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు దినముగా పరిగణించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ చక్రి నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏఐబిఎస్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ప్రపంచంలో ఉన్న బంజారాల ఆరాధ్య దైవం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంజారాలో ఆరాధ్య దైవాన్ని కొలుస్తుంటారని, సేవాలాల్ జయంతి రోజున రాష్ట్రంలో ఉన్న మహా మహుల జన్మదినాన్ని ఏ విధంగా అయితే స్టేట్ ఫెస్టివల్ గా పరిగణిస్తున్నారో అదేవిధంగా సేవాలాల్ జయంతి రోజున కూడా రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని వారు కోరారు. గుత్తి మండలం, సేవాఘడ్ నందు నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు దేశ నలుమూలల నుంచి బంజారాలో పెద్ద ఎత్తున తరలి వస్తుంటారని, భక్తుల సౌకర్యార్థం కార్యక్రమాలను నిర్వహించడానికి అధిక నిధులు అవసరం అవుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఇచ్చే లాగానే ఈ ఏడాది కూడా 50 లక్షల రూపాయలు సేవాగడ్ అభివృద్ధికి మంజూరు చేసిందని తెలియపరుస్తూ టిడిపి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఆ డబ్బులు సరిపోవు కావున 50 లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలు పెంచి నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. బంజారాల వాణి బాణీ వినిపించడానికి చట్టసభల్లో మైదాన ప్రాంతం నుంచి బంజారాలు లేని నేపథ్యంలో ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువెళ్లడంలో జాప్యం జరుగుతుందన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాజకీయాలకు పార్టీలకు అతీతంగా బంజారాల అభివృద్ధి సంక్షేమం కోసం సేవ అందిస్తున్న ఏకైక సంఘం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మా వాణి బాని వినిపించడానికి అపాయింట్మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంజారాలకు చట్టసభలలో ఉన్న సభ్యుల సంఖ్యను పరిగణించేటప్పుడు రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడంతో మైదాన ప్రాంతంలోని బంజారాలకు రాజకీయంగా అవకాశాలు రావడం లేదు. ఎస్సీలకు జిల్లా యూనిట్ గా తీసుకోవడం వల్ల వారికి ప్రతి జిల్లాలోనూ ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ స్థానాలు కేటాయిస్తూ రాజకీయంగా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వారిలాగానే ఎస్టీలను కూడా జిల్లా యూనిట్ గా తీసుకుంటే మైదాన ప్రాంతంలో ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ స్థానాలు వచ్చే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వటంలో అన్యాయం జరిగిందని ఉదాహరణతో వ్యాఖ్యానిస్తూ 175 అసెంబ్లీ స్థానాల్లో బంజారా జనాభా దామాషా ప్రకారం 11 సీట్లు మా ( బంజారాలకు )రావాల్సి ఉండగా ఏజెన్సీ ప్రాంతంలో 7 ఏడు స్థానాలు ఇచ్చారు మైదాన ప్రాంతంలో మిగిలిన నాలుగు అసెంబ్లీ స్థానాలకు మా లకి(బంజారాలకు) ఎమ్మెల్యే అవకాశాలు లభిస్తాయని తెలిపారు.



బంజారాలు ఈ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించారన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ 13, 14, 15 తేదీల్లో సేవాగడ్ లో నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలకు బంజారాలో పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ.. సేవగడ్ లో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు నాయక్, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎల్ఐసి రాముల నాయక్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణ.. యువత సంక్షేమానికి మార్గదర్శక ఉద్యమం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల వినియోగ నివారణ, మానసిక ఆరోగ్య అవగాహన, స్క్రీన్ డీ-అడిక్షన్ లక్ష్యాలతో ముందుకు సాగుతున్న ప్రాజెక్ట్ పరివర్తన్ ఒక శక్తివంతమైన సామాజిక ఉద్యమంగా రూపుదిద్దుకుందని రాష్ట్ర సమాచార కమిషనర్ గాజుల అదెన్న అవగాహన పోస్టర్లను ఆవిష్కరిస్తూ పేర్కొన్నారు. నిగమ ఫౌండేషన్, ఎమ్‌వైభారత్ -- యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, ప్రగతి పథం యువజన సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో, సమీర్ పెనకాలపాటి నాయకత్వంలో ఈ కార్యక్రమం విద్యార్థులు, యువతకు ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అందించాలనే లక్ష్యంతో కొనసాగుతోంది. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్‌వైభారత్ ప్రతినిధి బిసాతి భారత్, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు బిసాతి జీవన్ కుమార్, కురుబ జయమారుతి, మానవ హక్కుల కార్యకర్తలు రఘు, సతీష్, ధోని, మరియు ఇంటర్న్ శోభారాణి పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిసాతి భారత్ మాట్లాడుతూ.. రాయలసీమలోని ఎనిమిది జిల్లాలలో ఇప్పటివరకు 60కి పైగా కార్యక్రమాలు నిర్వహించి, సుమారు 20,000 మంది విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పొగాకు, గంజాయి వినియోగ నివారణ,



డిప్రెషన్, ఆందోళన, ఒంటరితనం వంటి మానసిక సమస్యలపై చైతన్యం కల్పించడమే కాకుండా, నిపుణులైన వైద్యులు, సైకాలజిస్టులతో వ్యక్తిగత కౌన్సెలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. యువతను ఆరోగ్యవంతమైన అలవాట్ల వైపు నడిపిస్తూ, వ్యసనరహిత భవిష్యత్తుకు ప్రాజెక్ట్ పరివర్తన్ మార్గదర్శకంగా నిలుస్తోంది.

# వైభవంగా శ్రీ వెంకటరమణ స్వామి ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ (శ్రీనివాస్ టాకీస్ వెనుకభాగం)లో వెలసిన శ్రీ వెంకటరమణ స్వామి ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవాలు శనివారం ముగిసాయి. మూడో రోజు శనివారం వేద మంత్రాలతో శ్రీ దేవి భూదేవి సమేత వెంకటరమణ స్వామి మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆశేష భక్తజన సమావేశంలో సుప్రభాత సేవ, నిత్య రాధన, చక్రాప్తి మండల ఆరాధన, సకల దేవతా గాయత్రి హోమాలు, సుదర్శన హోమం, యాగశాల బలిహరణ, మహా పూర్ణాహుతి హోమాలు ఘనంగా జరిగాయి. వేద మంత్రాలతో శ్రీదేవి భూదేవి వెంకటరమణ స్వామి ఉత్సవ విగ్రహాలకు వివిధ అభిషేకాలు, చక్ర స్నానం కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ కమిటీ సౌజన్యంతో తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పి.ఆర్.ఆర్. సుబ్రహ్మణ్యం, సెక్రటరీ ఎస్.పి. ఆంజనేయులు, ట్రెజరర్ ఎంఎస్. ప్రసాద్, సభ్యులు ప్రకాశ్, రామకృష్ణప్ప, ప్రసాద్ రెడ్డి, వెంకటేష్, రాజా రత్నయ్య, నామ్ రవి, రత్నమయ్య, రామకృష్ణ తదితర భక్తులు పాల్గొన్నారు.



## నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం మండల పరిధిలో మల్లాపురం మల్లాపురం గ్రామ సమీపంలో కొండలో కొలువైన నరసింహ స్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి గంగాభిషేకం తైలాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించే మంగళహారతులు అందించారు తదనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండే మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి కర్ణాటక ప్రాంతం బళ్ళారి నుండి భక్తాదులో పెద్ద ఎత్తున హాజరైనారు.

## విద్యార్థులకు పెన్నులు అందజేసిన చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకులు...

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ హిందూపురం విచ్చేసిన సందర్భంగా స్వామీజీ హిందూపురంలో సైనికుడికి గన్ను విద్యార్థికి పెన్ను అనే నినాదంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లే



దానిలో భాగంగా పట్టణంలోని ప్రసిద్ధ క్షేత్రం శ్రీ పేట వెంకటరమణ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని సరస్వతీ విద్యా మందిరం చిన్మయ విద్యాలయం విద్యార్థులకు పెన్నులను అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలాక్ రామాంజనేయులు నిమ్మకాయల రాము , రవి గుర్రప్ప ,కళ్యాణ్, వినయ్ పాఠశాలల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మండలం లో కుంబర నాగేపల్లి కి ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాక



**గుడిబండ మేజర్ న్యూస్:** మడకశిర శాసనసభ్యులు, టి.టి.డి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు, టి.డి.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి 08-02-2026 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12.00 గంటలకు గుడిబండ మండలం, కుంబరనాగేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కుంబరనాగేపల్లి సురేష్ మరియు ముఖ్య నాయకులు తెలియజేస్తూ మండలం ముఖ్య నాయకులు,కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మరియు ప్రజలకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నను రాకను జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## చిగిచెర్ల ముత్యాలప్ప కి ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ ప్రధానం..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల లో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న సి. ముత్యాలప్ప డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యూనివర్సిటీ, ఇండోర్ వారు ఎడ్యుకేషన్ లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ( పీహెచ్డీ) డిగ్రీ ప్రధానం చేశారు. ముత్యాలప్ప సెకండరీ స్కూల్ విద్యార్థుల ఇంటెలిజెన్స్ వ్యక్తిత్వం, సాధనపై అధ్యయనం అనే అంశం మీద సమర్పించిన థీసిస్ కి యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ముత్యాలప్ప మాట్లాడుతూ.. ప్రస్తుత సెకండరీ స్కూల్ విద్యార్థుల ఇంటెలిజెన్స్ వ్యక్తిత్వం, సాధనపై అధ్యయనం చేయడం వలన విద్యార్థుల యొక్క మేధస్సును వెలికితీయడం జరుగుతుంది. అలాగే తాను ప్రతిపాదించిన ఇంటెలిజెన్స్ వ్యక్తిత్వం మరియు సాధనపై విద్యార్థుల అభ్యున్నతి పై ప్రభావం చూపుతుంది. ఈ సందర్భంగా ముత్యాలప్ప కి శ్రీ బాలాజీ విద్యా సంస్థల, చైర్మన్ డా. పల్లె కిషోర్, కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, స్పెషల్ ఆఫీసర్, డా. టీ.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి కే. శ్రీకాంత్ రెడ్డి, అసోసియేట్ డీన్, శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, డా. బి.రవీంద్రనాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ముత్యాలప్ప తన పరిశోధన గ్రంథం సమర్పించడం లో సహకారం అందించిన కళాశాల యాజమాన్యానికి, మిత్రులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైద్య కళాశాలలో నకిలీల భరతం పట్టండి

## ఆరోగ్య మంత్రికి ఏఐఎస్ బి రాష్ట్ర కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి విన్నపం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం మెడికల్ కళాశాలలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీలో అనర్హులకు అందలం ఎక్కించారని, తక్షణం వారిపై చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు ఏఐఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి డిమాండ్ చేశారు. అప్పటి ఎ. వో గా పనిచేసిన ప్రస్తుత ఎ.డి సాయి గ్రేస్ కీలక పాత్ర పోషించారని, అప్సాస్ విలీన నియమాలు, డి. ఎం .ఈ ఆదేశాలు ఉల్లంఘన కాసులే లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల అధికారులు తీరును ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం పై నిరుద్యోగుల మండిపాట్లను కూడా వివరించారు. 2010 లో విద్యార్హత సాధించిన ఓబులేసు అనే ఉద్యోగికి , 2007 లోనే ఉద్యోగం కల్పించారనీ, అనంత నిరుద్యోగులను పక్కనబెట్టి తెలంగాణ రాష్ట్ర వాసి అయిన మూర్తి అనే వ్యక్తి కి ఉద్యోగం కల్పించడం, అప్పటి నియమాలు ఉల్లంఘించి స్థానికులకు కాకుండా ఇతర వ్యక్తులకు ఉద్యోగం కల్పించడం పై నిరుద్యోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 2019 లో స్పష్టంగా అప్సాస్ విలీనం లో చేసే ప్రక్రియలో వీరిని గుర్తించి కూడా చర్యలు తీసుకోకుండా కాసులకు కక్కుర్తి పడి లక్షల నగదు వసూలు చేసి అప్పటి ఏవోగా విధులు నిర్వహించిన సాయి గ్రేస్ ప్రస్తుత ఏ.డిగా ఉన్న అధికారిణి అని అనుమానాలు వ్యక్తం చేశారు. విషయం బయటకు రాకుండా నోట్ ఫైల్స్ మాయం చేసే ప్రయత్నం కూడా చేశారని, రోస్టర్ పాయింట్లు, అప్సాస్ విలీనం నియమాలు ఉల్లంఘించి అప్సాస్ లోకి మెర్జింగ్, హై కోర్టు ఆదేశాలు ఉల్లంఘన. ఇదే విషయంలో ఇతర జిల్లాలలో ఉద్యోగుల తొలగింపు.. అనంతలో కొనసాగింపు. డీఎం ఈ ఆదేశాలు ఉల్లంఘన.అధికారులను , జిల్లా కలెక్టర్ ను సైతం బురిడీ కొట్టించి నియామకాలు, అప్సాస్ విలీనం చేయడం పై భారీ స్థాయిలో అక్రమాలు రూ, లక్షల్లో ముడుపులు, నకిలీ ఉద్యోగుల కు ఆర్డర్ కాపీ లు లేవని తెలిసిందన్నారు. వీటిపై తక్షణం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో నిరుద్యోగుల తరుపున అఖిల భారత విద్యార్థి బ్లాక్ పోరాడుతుందని పాపిరెడ్డిపల్లి పృథ్వి స్పష్టంగా తెలియజేశారు.



## శ్రీకృష్ణదేవరాయ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్





**అనంతపురం, మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం నంబుల పూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను (గూటిబైలు) గ్రామంలో శ్రీ శ్రీ తిమ్మమాంబ బంధుగణ సేవా సమితి ఆధ్వర్యములో నిర్వహించిన ఆంధ్రభోజుడు విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిధులు లో ఒకరిగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ హాజరై విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. యుగ పురుషుడు ఆయన శ్రీకృష్ణదేవరాయుల విగ్రహావిష్కరణలో పాల్గొనడం పట్ల పత్తి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్, అన్నమయ్య, జిల్లా టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ డా. యం.ఆర్. జయరాం ధర్మాధికారులు, యోగినారేయణ మఠం,శ్రీ క్షేత్రం, కైవారం, కర్ణాటక నారాయణస్వామి రాయల్, రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు, బలిజ సంఘం బంధుగణ సభ్యులు ,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 43మందికి రూ.32.60లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తాం - ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పేద ప్రజల కష్టాలను తీర్చడమే ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రజావేదికలో 43మందికి 32లక్షల అరవై వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు పంపిణీ చేశారు. చెక్కులందుకున్న బాధితులు సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం తెలుగుదేశం పార్టీ నాయకులకే సీఎం రిలీఫ్ పండు పంపిణీ చేస్తున్నారని దుష్ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ప్రజల కష్టాల్లో ఉంటే పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.





# హైందవ ద్రోహి వైసిపి..

## తిరుమల లడ్డూ అపవిత్రం చేసిన పాపాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరు.. సనాతన ధర్మ పరిరక్షకుడు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే మూల్యం తప్పదు.. జనసేన సహాయ కార్యదర్శి కృష్ణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** తిరుమల లడ్డూ అపవిత్రం చేసిన పాపాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని, వైసిపి హైందవ ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతుందని జనసేన సహాయ కార్యదర్శి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. జనసేన పార్టీ -- ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉన్న పార్టీ అని, హిందూ ధర్మంపై గౌరవం లేని జగన్, డిక్లరేషన్పై సంతకం కూడా చేయకుండా శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేశారన్నారు. వైసీపీ పాలనలో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల శ్రీవారి లడ్డూలు తయారు చేశారని, భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన ఘోర అపచారం అన్నారు. మోనో గ్లిజరైడ్స్ తయారీలో జంతు కొవ్వును 200--250 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద వేడి చేస్తారని, నెయ్యి సరఫరాలో భారీ అవినీతి రూ.12 కోట్ల 55 లక్షలు వైసీపీ పెద్దల జేబుల్లోకి వెళ్లాయని జనసేన నగర సహాయ కార్యదర్శి కృష్ణ అన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం తరిమెల పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో దృష్టి సంబంధ సమస్యల్ని గుర్తించడం కోసం నిర్వహించిన స్క్రీనింగ్ లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మంజూరు అయిన కంటి అద్దాలని శింగనమల కెజిబివి పాఠశాలలో 27 మంది విద్యార్థులకు,జెడ్పీహెచ్ పాఠశాల లో 13 మందికి,సి.బండమీదపల్లి ఉన్నత పాఠశాలలో 6 గురికి అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యారులకు కంటి ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు పోషకాహారం అందులో ముఖ్యంగా విటమిన్ ఎ ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ఈనెల 17న నిర్వహించే నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ పంపిణీ ప్రాధాన్యత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్ ,ఎంఈఓ శివప్రసాద్ ,కెజిబివి ఎస్ఓ గీతారాణి, హెచ్ ఎంలు మల్లికార్జున, శోభారాణి , వైద్య సిబ్బంది సిహెచ్ఓ గంగాధర్ , చంద్రశేఖర్ రెడ్డి, హరిప్రసాద్ , దివ్యభారతి, అప్సర్ భాను, రమణయ్య, తస్లీమ్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పీవీకేకే ఐటీ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆటోక్యాడ్..

## స్టాడ్ ప్రోపై వారం రోజుల శిక్షణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, కార్పొరేట్ రెడినెస్ ట్రెనింగ్ సెల్, ఏపీఎస్ఎస్డీసీ సహకారంతో విద్యార్థులకు ఆటోక్యాడ్, స్టాడ్ ప్రో సాఫ్ట్వేర్లపై వారం రోజుల సాంకేతిక శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 2వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు జరిగింది. ఈ శిక్షణకు ప్రసన్న కుమార్ రిసోర్స్ పర్సన్గా పాల్గొని, భవనాల ప్రణాళిక, నిర్మాణ విధానాలు, డిజైన్, నిర్మాణాల విశ్లేషణ (ఎనాలిసిస్ అండ్ డిజైన్) వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. ఈ శిక్షణ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు వారి ప్రణాళికా నైపుణ్యాలను మెరుగుపరిచిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు శిక్షణలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి సాంకేతిక శిక్షణలు విద్యార్థుల వృత్తి జీవితానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా, ఆటోక్యాడ్, స్టాడ్ ప్రో వంటి ఆధునిక సాఫ్ట్వేర్లపై ప్రావీణ్యం సాధించాలి. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థులను పరిశ్రమలకు సిద్ధంగా తీర్చిదిద్దుతాయి. భవిష్యత్తులో కూడా మరిన్ని నాణ్యమైన సాంకేతిక శిక్షణలను అందిస్తాం అని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి రాజేష్, కార్పొరేట్ ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వహీదా పర్వీన్ సివిల్ ఇంజినీరింగ్ ప్రాధాన్యతను, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆధునిక సాఫ్ట్వేర్ల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమానికి సివిల్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు హాజరయ్యారు. ఏపీఎస్ఎస్డీసీ టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ నర్మద అందించిన సహకారాన్ని మేనేజ్మెంట్ ప్రశంసించింది.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం, విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వినియోగము, అన్న ప్రసాద, సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదం స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకాలు చేయించుకుని మొక్కుబడులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు గర్భవతులకు పౌష్టికాహారం శనివారం పంపిణీ చేశారు. గోవిందువాడ గ్రామపంచాయతీ పరిధిలోని కందేపల్లి గ్రామంలో నీ అంగనవాడి కేంద్రంలో బియ్యము, కోడిగుడ్లు, పాలు, నూనె, కంది బాళ్లు పంపిణీ చేసినట్లు అంగనవాడి కార్యకర్త చంద్రకళ తెలిపారు. ప్రతి నెల గర్భవతులకు బాలింతలకు అందజేయడం జరుగుతుందన్నారు. మెనూ ప్రకారం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు భోజనం అందిస్తున్నామన్నారు.

## ఇంటింటికి గ్యాస్ సిలిండర్ పంపిణీలో అదనపు వసూళ్లు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల వ్యాప్తంగా ఇంటింటికి గ్యాస్ సిలిండర్ పంపిణీ లో భాగంగా సిలిండర్ కు రూ.20లు అదనంగా వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. రూ.980లకు డెలివరీ ఇవ్వవలసి ఉండగా అదనంగా 20రూపాయలు వసూలు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. వినియోగదారులకు ఇంటింటికీ గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే సమయంలో సిలిండర్ తూకం వేసి ఇవ్వాల్సి ఉండగా ఎలాంటి తూకం వేయకుండా కేజీల కొద్దీ తక్కువగా ఉంటుందని వినియోగదారుల ఆరోపిస్తున్నారు. 20 రోజుల కిందట బొమ్మనహాల్ మండలంలో గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే వాహనం తూనిక కొలత అధికారులు దాడులు నిర్వహించి, సిలిండర్ తూకం చేసే త్రాసు లేకపోవడంతో వారికి జరిమానా విధిస్తూ, కేసు నమోదు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అదనపు వసూళ్లు, సిలిండర్ లో గ్యాస్ తక్కువ ఉండడంతో వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### మంత్రిని ప్రభుత్వ ఆసుపత్రులకు

## నిధులు కోరిన ఎమ్మెల్యే



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస వసతులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు మరింత సేవలు అందించడానికి, మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆగిన వైద్యశాలలను పూర్తి చేసేందుకు నీటి నిధులు కేటాయించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరగా వెంటనే స్పందించిన మంత్రి ఆగిపోయిన భవన నిర్మాణాలకు అవసరమైన నిధులను కేటాయించి మారుమూల ప్రాంతాలలో కూడా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఆరోగ్యశాఖ మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘన సన్మానం చేశారు.

## సర్వే పరిశీలన

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో సిబ్బంది నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే సమగ్రంగా నిర్వహించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులను చేర్పిద్దాం .

## ఊరి బడిని కాపాడుకుందాం

### యుటిఎఫ్ పిలుపు



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు కోసం యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం రామగిరి మండల కేంద్రంలోని రామగిరి కాలనీలో రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రా రెడ్డి , రామగిరి మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర ప్రకాష్, శ్రీనివాసులు, రామగిరి మండల యూటీఎఫ్ నాయకులు శివయ్య, వినయ్ కుమార్ ,గోపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనంత పద్మనాభం, సుధాకర్, అరవింద్, రామగిరి మండలం ఉపాధ్యాయులు శేషు ,నాగభూషణ, ఆదిశేషయ్య, బయపరెడ్డి, వెంకటసుబ్బయ్య, నారాయణస్వామి, తదితరులు తల్లితండ్రుల ఇంటింటికి వెళ్లి రాబోవు విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చేరాలని యుటిఎఫ్ ముద్రించిన కరపత్రాలను ప్రతి తల్లిదండ్రులకు యుటిఎఫ్ నాయకులు పంచి పెట్టారులి లిప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల వచ్చే లాభాలను ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారులి లిఅలాగే ఊరి బడిని కాపాడుకోకపోతే ఆ గ్రామంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ బడులు మూతపడితే కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీతో ఊరి బడిలో చదివే విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందిలి లిఅందుకోసం ఊరి బడిలో విద్యార్థులను నమోదు చేసుకోవాలని మార్చి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించండి ఊరి బడిని కాపాడుకుందాం అనే పిలుపుతో యుటిఎఫ్ చేసే ఈ ప్రయత్నానికి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో ఉన్న ఉపాధ్యాయులందరూ యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటి క్యాంపెయిన్ల పాల్గొని జయప్రదం చేయటానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిస్తున్నాం.అలాగే అంగన్వాడి కేంద్రాల సందర్శించి బడి ఈడు నమోదు పిల్లలను గుర్తించి వారందరినీ మన ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయుటకు అంగన్వాడీ వర్కర్ల సహకారం తీసుకోవాలని విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ కృషిచేయుటకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో ఉన్న విద్యాశాఖ అధికారులందరూ తమ సహకారాన్ని ఈ విద్యార్థుల నమోదు కార్యక్రమానికి సహకరించి జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

### సమాజాన్ని పాఠశాలలోకి తేవడమే

## విద్యాంజలి లక్ష్యం

### మండల విద్యాశాఖ అధికారులు వీరన్న మల్లికార్జున




**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** పాఠశాలల్లోకి సమాజాన్ని తీసుకుని వచ్చి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడమే విద్యాంజలి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని మండల విద్యాశాఖ అధికారులు వీరన్న మల్లికార్జునలో పేర్కొన్నారు. శనివారం ఎంఈఓ కార్యాలయం నందు శనివారం విద్యాంజలి 2.ా కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష జిల్లా అధికారి అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్ శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం పరిధిలోని పాఠశాలకు ఆ గ్రామాన్ని, గ్రామంలోని ప్రజలను పాఠశాల యొక్క అభివృద్ధిలో భాగం చేసే లక్ష్యంతోనే భారత ప్రభుత్వం విద్యాంజలి 2.ా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని పాఠశాలలకు ప్రపంచంలోని ఏదేశం నుండి అయిన పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలను అందించే అవకాశాన్ని భారత ప్రభుత్వం మంచి సదవకాశాన్ని కల్పించదని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలోని పాఠశాలల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు మరియు విద్యా సంబంధ సౌకర్యాలను ప్రజలు భాగస్వామ్యం అవుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా పాఠశాలలకు అవసరమైన అన్ని రకాల సామాగ్రిలు మరియు విద్యార్థులకు వివిధ రకాల ప్రత్యేకమైనటువంటి శిక్షణ తరగతులను చదువుకుంటున్న అంశాలలో మెలకువలను సైతం అందించడానికి ప్రపంచంలోని అన్ని దేశాల నుండి మరియు భారతదేశంలో నుండి ఎక్కడ నుండి అయినా నేరుగా పాల్గొనవచ్చు లేదా ఆన్లైన్ ద్వారా విద్యాభివృద్ధికి సహకారం అందించే సదవకాశాన్ని సమాజానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన అవకాశాల్లో భాగంగానే విద్యాంజలి కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జునలు పేర్కొన్నారు. విద్యాంజలి పోర్టల్ ద్వారా అన్ని పాఠశాలలో రిజిస్టర్ అయ్యి తమకు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు మరియు విద్యా సంబంధ సౌకర్యాలను గురించి పోర్టల్ లో నమోదు చేసుకోవాలని, అదేవిధంగా సమాజంలోని ప్రజలు, నిపుణులు, దాతలు వాలంటరీగా రిజిస్టర్ చేసుకొని విద్యాంజలి పోర్టల్ ద్వారా పాఠశాలల అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలను అందించాలని. నమోదు చేసుకునే అంశాలను గురించి ఆర్పీలు ఆదిశేషయ్య, అమరేష్ లు ప్రధాన ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ శిక్షణ తరగతుల్లో రాజసూరీడు, సుధాకర్, ప్రహ్లద, అనిల్, రాధ, లాలితమ్మ, ఆంజనేయులు, సాయి లీల, వన్నూరుస్వామి, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాలు సమాజానికి

## అంత శ్రేయస్కరం కాదు

### – వైద్యాధికారి డాక్టర్ పావని



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు సమాజానికి అంత శ్రేయస్కరం కాదని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద ముష్టూర్ లో జిల్లా న్యాయ సేవా సంస్థ పర్యవేక్షణలో వైద్యాధికారి డాక్టర్ పావని అధ్యక్షతన శనివారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ బాల్య వివాహాల వలన అమ్మాయిల శారీరక మానసిక ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. బాలవివాహాలను చేసినా, ప్రోత్సహించినా అలాంటివారు బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హులని గుర్తు చేశారు. బాధితులకు రూ.లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. పాఠశాల హెచ్ఎం లోకేష్ మాట్లాడుతూ బాలవివాహాల నిరోధక చట్టాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని గుర్తు చేశారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.ఎం డి షఫీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ లింగ వివక్ష నిర్మూలన లేకుండా టీనేజ్ గర్భధారణ జరగకుండా అంగన్వాడీలు, ఆశాలు ప్రజల్లో విస్తృత చైతన్యం కలిగించాలని చెప్పారు. కోర్టు సిబ్బంది కృష్ణారెడ్డి మాట్లాడుతూ విడాకుల కోసం కోర్టుకు వచ్చే బాధితులు అధిక సంఖ్యలో బాల్యవివాహాలు చేసుకున్న వారేనని గుర్తు చేశారు. బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరి పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశీరు బాబు, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, సిహెచ్ఓ హిమబిందు, హెల్త్ అసిస్టెంట్ వెంకట్, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ రాజీనామా ప్రకటించిన గుడిబండ సర్పంచ్ జి బి కరుణాకర్



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం స్థానిక సర్పంచ్ జి బి కరుణాకర్ గౌడ్ రాజకీయాల పై విరక్తి చెంది వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చరవాణి ద్వారా మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలు నుండి వివిధ పార్టీల్లో నన్ను ఆదరించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతు ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఏమాత్రం ప్రజలకు సేవ చేసే అవకాశం లేదు అందుకోసం రాజకీయంగా ప్రస్తుతం నేను కొనసాగుతున్న వైఎస్ఆర్సిపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు అలాగే భవిష్యత్తు కార్యాచరణ పై ఆలోచించి తెలియజేస్తారని ఈ సందర్భంగా ఆయన నాపై నమ్మకం ఉంచి గెలిపించిన నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.